13.2.51

THE ANDHRA PATRIKA, MADRAS.

ఆరవ ముద్రణము
వెల రు. 4-0-0
పోస్టేజి రు. 0-9-0
ఆంధ్ర గ్రంథమాల,
మద్రాసు 1.



ఆంధ్రపత్రిక

300 244

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO.

ఆంధ్ర పత్రిక
శ్రీ ఖరనామ సంవత్సర
పంచాంగం
శ్రీ విపర్తి కృష్ణమూర్తి శాస్త్రి సిద్ధాంతి గారిచే గణింపబడినది.
ఈ సంవత్సరం పంచాంగంలో పండుగలు, పర్వదినాలు, వ్రతాలు గణింపబడిన రెండువందల తిథి, నక్షత్రాదులు దేశ్యంగా మారబడినవి.
* కొత్త పంచాంగాలు సిద్ధమవుతున్నవి *
100 పుటలు. వెల 1-8 0-4-0. 100-8 16-0-0. 1000-8 150-0-0
రైలుబండ్లలో ప్రత్యేకం. 1000 కాపీలు ఒకేసారి కొనువారికి విడిగా ముఖచిత్రమున ముద్రింపబడును. వివరములకు వ్రాయండి.
మేనేజరు - ఆంధ్ర పత్రిక, మద్రాసు 1.

Regd. No. M. 1118

సంపుటం 37. సంచిక నెం. 311 వికృతి సం॥ మాఘ శు॥ సప్తమి మంగళవారం 13—2—1951

ప్రతిలో వెల 1 అణా.

'కాశ్మీర్ విషయంలో ఎవరి బెదిరింపులకూ భారతప్రభుత్వం లొంగిపోదు'

38- వ అక్షాంశ రేఖ పునరధిగమనం

సెవూల్ ప్రాంతంలో సమితి బలాలు హాన్ నదీతీరానికి ఉపసంహరణ

టోకియో, ఫిబ్రవరి 12: కొరియా తూర్పు యుద్ధరంగంలో దక్షిణ కొరియాసైన్యాలు నిన్నటిరోజున 38 వ అక్షాంశరేఖను పునరధిగమించినవి. ఈ సైన్యాలు 38 వ అక్షాంశరేఖకు ఉత్తరంగా 5 మైళ్ళలోఉన్న సముద్రతీరనగరం యాన్‌యాంగును ఆక్రమించినవి.

దక్షిణకొరియా గస్తీదళాలు ఆదివారంనాడు సేవూల్‌నగరంలో ప్రవేశించినవి. అనంతరం సేవూల్ ప్రాంతంలోని సమితిబలాలన్నిటినీ అక్కడికి దక్షిణంగాఉన్న హాన్‌నదీతీరానికి ఉపసంహరించడమైనది.

ఆ ప్రాంతంలోని దక్షిణ కొరియా గస్తీదళాలకు సహాయంగా సైన్యాలు పంపడానికి చేసిన ప్రయత్నాలను కమ్యూనిస్టులు శతఘ్నుల లోడ్వాటుతో భగ్నంచేశారు. అందువల్లనే ఆ ప్రాంతం నుండి సమితి బలాలను ఉపసంహరించవలసి వచ్చింది.

హాన్ నదికి దక్షిణంగా యాంగ్ డాంగు పోలో ఉన్న సమితి సైన్యాలను సైనా కమ్యూనిస్టు బలాలు శతఘ్నులతో, టాంకులు, మరతుపాకులతో ప్రతిఘటించినవి.

సేవూల్‌కు నైరృతి దిశగా ఒకటిన్నర మైళ్ల దూరంలో కమ్యూనిస్టు సైనికుల సమూహం కనపడింది. అక్కడ 8వేల మంది సైనికులున్నట్లు అంచనా వేశారు. వారిపై సమితి సైన్యాలు శతఘ్నీ కాల్పులు జరిపినవి. ఆ కాల్పులు పారిపోవడానికికూడా యత్నించ[illegible] సమితి సైన్యాల శతఘ్ని కాల్పులు, విమానాలదాడుల ఫలితంగా ఆ సైన్యా[illegible]మైన నష్టాలు సంభవించి ఉండ[illegible] తెలుస్తున్నది. ఈ సైన్య సమూహం [illegible]తి యుద్ధ విమానాలు గతరాత్రి కూడా [illegible]లువేసి, బీభత్సం చేసినవి.

సువాన్‌కు ఉత్తర దిశగా సమితి సైన్యాలు ఎదురుదాడి ప్రారంభించినట్లు ఉత్తర కొరియా ప్రకటించింది.

ఇంచాన్‌కు వాయవ్యంగా అమెరికన్, గ్రీకు సైన్యాలు నిన్న ఎదురుదాడి ప్రారంభించి, ప్రధాన రహదారి పైలు మార్గాల కూడలి నగరం క్యాంగాన్‌కు వాయవ్యంగా రెండున్నర మైళ్ల వరకు పురోగమించినవి.

పశ్చిమరంగంలోని సమితి బలాలు సేవూల్‌పై దాడిచేయడానికి ప్రయత్నించగా వాటిని ఈ ప్రదేశంలోనే కమ్యూనిస్టు సైన్యాలు నిరోధించినవి.

ఈ రంగంలో సమితి యుద్ధ విమానాలు కమ్యూనిస్టులపై నిర్విరామంగా దాడిజరిపి, బాంబుల వర్షం కురిపిస్తున్నవి.

దక్షిణ కొరియా గస్తీదళం సేవూల్ లో ప్రవేశించినప్పుడు ఆనగరం నిర్మానుష్యంగా ఉన్నది. పశ్చిమ సముద్రతీరంపై కూడా కమ్యూనిస్టు సైన్యాల ప్రతిఘటన పూర్తిగా అంతరించినది. కొత్త ప్రదేశాన్ని ఆక్రమించుకొనడం కాక, సాధ్యమైనంతమంది కమ్యూనిస్టు సైనికులను వాత మార్చడమే జనరల్ రిడ్జివే అధిపత్యం క్రింద ఉన్న అమెరికా అష్టమ సైన్యలక్ష్యం. గత 16 రోజుల పోరాటంలో ఆయన విధానం చాలా ఎక్కువగా సఫలమైనదట.

రేషన్ నాల్గోవంతు తగ్గింపు కారణాలు

మున్షీ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 12: భారత ప్రభుత్వ ఆహారమంత్రి కె. ఎం. మున్షీ నేడు పార్లమెంటులో మహావీర్ త్యాగిగారి ప్రశ్నకు జవాబిస్తూ, ఆహార కేటాయింపులలో నాలుగోవంతును తగ్గించటానికి కారణాలను వివరించారు.

"కొన్ని నెలలనుంచీ రాష్ట్రాల్లో ఆహార పంపిణీ వ్యవస్థలు చాల ఒత్తిడికి లోనయినవి. ఓడనుంచి సరుకువస్తేనేకాని, గొంతులో ముద్దదిగని పరిస్థితులూ అవ్యవస్థలు పనిచేయవలసివచ్చినది. అందువల్ల కొన్నిచోట్ల ఆహార పంపిణీ భగ్నం అయినది, ఒక్క ఏడాది లోపల ఆహార నిలవలు 9 లక్షల టన్నులు తగ్గిపోయినవి. పంపిణీ వ్యవస్థ పూర్తిగా భగ్నం కాకుండా నివారించటానికీ, నిలవలను పెంచటానికీ తాత్కాలికంగా కొన్నాళ్ళ పాటు మొత్తం రేషను పరిమాణాన్ని తగ్గించటం జరిగింది.

ఇట్లా తగ్గించటానికి మరొక ముఖ్యకారణం బియ్యం సప్లయి చాల తగ్గిపోవటం. బియ్యం మిగిలే ప్రాంతాల్లో వర్షాలు లేకపోవటంవల్ల ఈ దుస్థితి ఏర్పడ్డది. గోధుమ, మెట్ట ధాన్యాల నిలవలు చాల తగ్గిపోయినవి. ఈ రెండు నెలలలోను వచ్చే దిగుమతులు 12 బొన్నుల రేషన్ ఇవ్వటానికి సరిపోవు.

1951 జనవరి 1 నాటికి ప్రభుత్వం దగ్గర మొత్తం 7 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు ఉన్నవి. ఫిబ్రవరి 1 కి అది 8 లక్షల 80 వేల టన్నులు అయినది. మార్చి చివరకు అది 12 లక్షల టన్నులు కాగలదని అంచనా వేయబడినది. దిగుమతులు ఫిబ్రవరిలో 292 వేల టన్నులు, మార్చిలో 322 వేల టన్నులు, ఏప్రిల్‌లో 272 వేల టన్నులు ఉండగలవు."

కాశ్మీరు సమస్యా పరిష్కారానికి బ్రిటన్ అమెరికాల ప్రతిపాదన

లేక్‌సక్సెస్, ఫిబ్రవరి 12: భద్రతా మండలి బహుశా గురువారం నాడు సమావేశమై కాశ్మీర్ సమస్యమీద చర్చించవచ్చుననీ, ఆ సమావేశంలో అమెరికా, బ్రిటన్‌లు సమస్యా పరిష్కారానికి ఒక సమష్టి తీర్మానాన్ని ప్రతిపాదించ గలవనీ తెలుస్తున్నది.

సమావేశపు వేళను నిర్ణయిస్తూ నేడు ప్రకటన జరుగుతుంది. భద్రతా మండలికి ప్రతిపాదించబోయేతీర్మానపు ముసాయిదానుగురించి బ్రిటన్, అమెరికాలు కిందటివారం చివరలో సంప్రదింపులు జరిపినవి. తుది ముసాయిదా ఇంకా తయారుకాలేదనీ, ఎన్ని దేశాలు కలిసి తీర్మానాన్ని ప్రతిపాదించాలో తేలలేదనీ తెలుస్తున్నది.

చర్చ ప్రారంభమయే వరకూ తుది ముసాయిదా తయారు కాదని తెలుస్తున్నది. కాశ్మీర్ వివాదం సమితికి ప్రతిపాదించబడి మూడేళ్లు దాటినది.

ఏప్రిల్ నుండి ఇండియాకు అమెరికా ఆహారధాన్యం సప్లయి అయే అవకాశం

వాషింగ్టన్ ప్రభుత్వ సుముఖభావం

వాషింగ్టన్, ఫిబ్రవరి 11: ఇండియాకు 20 లక్షల టన్నుల గోధుమలను సప్లయిచేయటానికి కాంగ్రెసువర్గములలో కనిపిస్తున్నట్లు చెప్పబడిన ఆటంకాలకు అభిజ్ఞ భారతీయ వర్గాలు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వటంలేదు. సెనేట్‌సభ్యులుకానలీ, బిల్లీ మొదలయిన వారు చెప్పే అభ్యంతరాలు ముందే తెలిసినవనీ, ఈ విమర్శకులను సంతృప్తిపరచి, కార్యక్రమాన్ని సానుకూలపరచగలమన్న విశ్వాసం ప్రభుత్వంలో కన్పిస్తున్నదనీ పి.టి.ఐ. విలేఖరి తెలియజేస్తున్నాడు.

ప్రెసిడెంట్ ట్రూమన్ కార్యాలయంలో ఉన్నత వర్గాలు జరిపిన సమావేశంలో ఈ కిందిప్రశ్నలు వచ్చినట్లు తెలుస్తున్నది.

1. కొరియాలోనూ, జపాన్‌లోనూ, అమెరికాకుగల బాధ్యతలవల్లనూ, ప్రపంచయుద్ధం వచ్చేప్రమాదం కన్పిస్తున్నందువల్లనూ, ఈ సమయంలో అమెరికన్ గోధుమనిలవలలోనుంచి 7½ కోట్ల బుషెల్‌లను ఖర్చుపెట్టటం మంచిదా? (మొత్తం నిలవ 8వేల కోట్ల బుషెల్‌లని తెలుస్తున్నది.)

(2) పాకిస్థాన్ దగ్గర అదనంగా ఉన్న ధాన్యపు నిలవల నుంచి ఇండియా కొంత సంపాదించటానికి అవకాశాలు ఉన్నవా?

(2) పత్తి, జనుము పంటలను ఎక్కువ చేయటానికి ఇండియా ఇవల తీసుకున్న చర్యలవల్ల ఈ ఆహార సహాయం ఎంతవరకు అవసరమయినది?

(4) ఇండియాకు ఎక్కువ మొత్తంలోనే స్టర్లింగ్ నిలవలు ఉంటగా, దీర్ఘవాయిదాల మీద డబ్బు చెల్లిస్తానని చెప్పిఉండగా అమెరికా ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలన్న ప్రతిపాదనను ఎందుకు చేయవలసి వచ్చినది?

ఇండియాకు తక్షణమే ఆహార సప్లయిలను పంపవలసినదని ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రభృతులు చెప్పినప్పుడు, సెనేటర్ కోనలీ మాట్లాడుతూ వంటనే 20 లక్షల టన్నులను పంపటానికి బదులుగా ముందు 10 లక్షల టన్నులను పంపి, ఆ తరవాత ఇండియా అవసరాలనూ, ఇతర త్రా లభించే అవకాశాలనూ పరిశీలించాలి' అని సూచించినట్లు తెలుస్తున్నది.

అయితే అభిజ్ఞ భారతీయ, అమెరికన్ వర్గాలు మాత్రం ఈ సూచనకు అంతే అందోళన పడటంలేదు. ఒక వేళ ఇప్పుడు 20 లక్షల టన్నులు మంజూరు అయినా, దానిని వంటనే రవాణా చేయటానికి కావలసిన నౌకలు లభించవుకనుక, క్రియ వచ్చేటప్పటికి అది పది లక్షల టన్నులను మంజూరు చేసిన దానితో సమానం అవుతుందని వారు భావిస్తున్నారు. అంతేకాక మాజీ

(3 వ పేజి చూడుడు)

పార్లమెంటులో ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

ఈనాడు అక్కడ జరుగుతున్నది అభ్యుదయ అభివృద్ధి నిరోధకశక్తుల మధ్య సంఘర్షణేనని హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: "కాశ్మీరు సమస్యలో అంతర్గర్భితంగా ఉన్న కొన్ని అత్యంత ప్రధానమైన సిద్ధాంతాల రక్షణకు భారతదేశం కంకణం కట్టుకొన్నది. ఏదేశపు ఒత్తిడికి కాని, బెదిరింపులకు కాని వెరచి ఇండియా ఆ సిద్ధాంతాలను విడిచిపెట్టదు," అని భారతప్రధాని పండిత జవహర్‌లాల్ నెహ్రూ నేడు పార్లమెంటులో విస్పష్టంగా ప్రకటించారు.

కాశ్మీరు విషయంలో పండిత నెహ్రూ ఇంకా ఇలా చెప్పారు: "కాశ్మీరు యుద్ధం అభ్యుదయ శక్తులకు, ప్రతిఘాత శక్తులకు జరుగుతున్న పోరాటం. ఇది మతప్రసక్తిలేని జాతీయవాదానికి, మతవాద దురభిమానాలకు జరుగుతున్న పోరాటం.

"గత 20 సంవత్సరాలుగా కాశ్మీరుప్రజలు స్వాతంత్ర్యసమరం సాగిస్తున్నారు. ఈనాడు పాకిస్థాన్‌నుండి కాశ్మీరుస్వాతంత్ర్యంగురించి బిగ్గరగా వాదిస్తున్నవారందరు ఆనాడు ఏమయ్యారు? ప్రస్తుతం పాకిస్థాన్‌లోఉన్న చాలమంది ఆనాడు కాశ్మీరులోని ప్రతిఘాత శక్తులతో ఐక్యమయ్యారు; కొందరు మౌనంగా ఉండిపోయారు. ఈనాడు వారు ఉపయోగిస్తున్న భాష వేరు; పైగా ఈసమస్యను మరింత క్లిష్టంగా చేయడానికై మతంకూడా జోడిస్తున్నారు.

"ప్లెబిసైట్ ద్వారాకాని, మరొకపద్ధతివల్లకాని తమ భవితవ్యం నిర్ణయించుకునే అధికారం కాశ్మీరు ప్రజలకే ఉన్నదని ఇండియా మొదటినుండి వాదిస్తున్నది.

ఈ విషయంలో ఇండియా వైఖరి మారదు. గత కొలది మాసాలలో కాశ్మీరు వివాదం విషయంలో పాకిస్థాన్‌లో మతావేశాన్ని, దురభిమానాన్ని విపరీతంగా రేకెత్తించడం జరిగింది. ఇక ఇండియా కాశ్మీరులో ఉన్న తన సైన్యాలలో చాల భాగాన్ని ఉపసంహరించింది. కాని, పాకిస్థాన్ ఈ విధంగా చేయలేదు. పాకిస్థాన్ కాశ్మీరునుండి తన సైన్యాలను సంపూర్ణంగా ఉపసంహరించడానికి అంగీకరించినట్లయితే, మన సైన్యాలనుకూడా ఇంకా ఇదే విధంగా శీఘ్రతరం ఉపసంహరింప గలము. కేవలం కాశ్మీరు భద్రతకు అవసరమైనంత సైన్యాన్నిమాత్రమే కాశ్మీరులో నిలిపి ఉంచగలము."

కాశ్మీరువిషయంలో పండితనెహ్రూ ఇలా హెచ్చరించారు:-"ప్రతిఘాతశక్తులకు మనం లొంగిపోయినట్లయితే, మన జీవితాలకు పట్టు గొమ్ములయిన సిద్ధాంతాలను మనం విడిచిపెట్టు కున్నట్లవుతుంది. కాశ్మీరుకాని ఆశక్తులకు లొంగిపోతే కాశ్మీరును అన్ని విధాలా సర్వాంగసుందరంగా చేసిన ఉత్తమ సంస్కృతిని, కళను, కాశ్మీరుప్రజలు పోగొట్టుకొనవలసి వస్తుంది."

"కాశ్మీరుపై దురాక్రమణ జరిగిన తరువాతనే ఇండియా అక్కడికి సైన్యాలు పంపినదని ఎవరూ విస్మరించకూడదు. కాశ్మీరు ప్రభుత్వమే కాక, ప్రజాస్వాతంత్ర్య సమరం నడిపించిన గొప్ప రాజకీయపక్షం కూడా ఆహ్వానించిన కారణం చేతనే మనసైన్యాలు అక్కడికి వెళ్ళినవి."

ముస్లిం రాజ్యాల పరస్పర రక్షణ ఒప్పందంపై కరాచీసభ తీర్మానం

మతప్రాతిపదికపై ప్రత్యేకసమితి స్థాపనకు ఆలోచన

కరాచీ, ఫిబ్రవరి 12: ముస్లిమ్‌దేశముల సమితి నొకదాని నేర్పరుపవలెనను తీర్మానమును యిప్పుడిచ్చట జరుగుచున్న ప్రపంచ ముస్లిమ్‌సభ రాజకీయోపసంఘమువారు గానించిరని తెలియుచున్నది. ఈ తీర్మానమును బహిరంగసభవారు ఆమోదింపవలసియున్నది. ఒక ముస్లిమ్‌దేశముపై ఏ విదేశీయ రాజ్యమైనను దండయాత్ర చేసినయెడల ఆ ముస్లిమ్ దేశమునకు యితర ముస్లిమ్‌దేశములు అన్నివిధముల సహాయము చేయవలెనని తీర్మానము కోరుచున్నది.

పాకిస్థాన్ ముస్లిమ్‌లీగ్ మాజీ కార్యదర్శి చౌదరీ కలికుజమాన్ గతరాత్రి ప్రపంచ ముస్లిమ్‌సభలో ఉపన్యసించుచు వినాశకరములగు యుద్ధములను, అత్యంతానర్థదాయకమగు రాజకీయతంత్రములను ప్రతిఘటించుటకుగాను ముస్లిమ్‌దేశములు మూకుమ్మడి కూటమి నేర్పరుపవలసిన సమయము వచ్చినదని చెప్పెరి.

ముస్లిమ్ దేశములనన్నిటిని సంధించు ఒక రైల్వే వేయవలెనని పాకిస్థానీమంత్రి ఖ్వాజా షహబుద్దీన్ గారు కోరిరి. ఈ ఇనుపదారికి 60 కోట్ల రూపాయలు ఖర్చవునని షహబుద్దీన్ గారు అంచనా వేసిరి.

ఇండియా ఆహారసమస్య క్షీణస్థితికి పాతవ్యవసాయపద్ధతులే కారణమట

అమెరికన్ ప్రభుత్వ వ్యవసాయశాఖ నివేదిక

వాషింగ్టన్, ఫిబ్రవరి 11: "ఇండియా ఆహార సమస్య దీర్ఘకాలంనుంచీ పీడిస్తున్న సమస్య. ఉత్పత్తిలో ఆదేశం అనుసరిస్తున్న అతి పురాతన పద్ధతులే ఆపరిస్థితికి ముఖ్యకారణం. దూరప్రాచ్యంలోనూ, దక్షిణాసియాలోనూ ఆహారపరిస్థితి కొంచం చక్కబడినట్లు కన్పిస్తున్నది గాని, ఇండియాలోమటుకు అది అంతకంతకూ క్షీణిస్తున్నది." అని అమెరికన్ వ్యవసాయశాఖప్రపంచఆహారపరిస్థితినిగురించి ప్రకటించిన ఒక నివేదికలో పల్లడించినది.

ఇండియా ఆహారోత్పత్తి ముందు మరీ ప్రమాదకరంగా తగ్గిపోయి, చాలా ఏళ్ల వరకూ అట్లాగే ఉండవచ్చునన్న అభిప్రాయము ఆనివేదికలో ప్రకటించబడినది.

ఆ నివేదిక ఈ వివరాలను తెలియజేసింది: 'కిందటి సం॥ ప్రపంచం మొత్తంమీద ఆహారోత్పత్తి పెరిగింది. అయితే జనాభా కూడా పెరగటంవల్ల, సగటున మనిషి ఒకరికి లభించే ఆహారం 1939 కన్నా తగ్గిపోయింది.

1951 లో పాకిస్థాన్ గోధుమ కిందటి సం॥ కన్నా కొంచం తక్కువగా ఉంటుంది. తూర్పు పాకిస్థాన్ అంచనాలు స్వయంపోషకంగా మాత్రం ఉంటాయి. బ్రిటన్‌కి లభించే ఆహారం దాదాపు 1939 ప్రమాణంలో సమానం అయినది. మాంసం సప్లయి తగ్గినప్పటికీ, మాంసకృత్తుల నిచ్చే పదార్థాల సప్లయి మాత్రం యుద్ధం గోధులకన్నా పెరిగినది.

ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌ల గోధుమ మినుకు కొంచం తగ్గినప్పటికీ, గొర్రెల సంఖ్యమాత్రం పెరిగింది. దక్షిణాఫ్రికాలో మాంసం కొరత ఉంటుంది. గ్రీస్, డానూబ్ నదీప్రాంతం, ఫ్రాంచి, ఉత్తరాఫ్రికాలు మినహా యూరప్‌లో ఆహారోత్పత్తి పెరుగుతుంది. అమెరికాలో యుద్ధం గోధులకన్నా 12% యెక్కువ ఆహారం లభిస్తుంది.

సోవియట్ యూనియన్‌లో రెండు సంవత్సరాలనుంచీ ఆహార పరిస్థితి అభివృద్ధి అవుతూనే ఉన్నది. మధ్య ప్రాచ్యంలో 1950 లో పంటలు బాగా ఉన్నవి. 1951 లో కూడా బాగా ఉండేట్లు కనిపిస్తున్నవి.

చిన్న పరిశ్రమల ద్వారా దేశంలో ప్రాంతీయ స్వయంపోషకత్వ సాధన

పత్రికాప్రతినిధులగోష్ఠిలో మెహతాబ్ వివరణ

బొంబాయి, ఫిబ్రవరి 11: భారతప్రభుత్వ వాణిజ్య పారిశ్రామిక శాఖామంత్రి శ్రీ హరికృష్ణ మెహతాబ్‌గారు ఈ వేళ రాత్రి యిక్కడ పత్రికాప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ చిన్నరకం పరిశ్రమల ద్వారా ప్రాంతీయ స్వయంపోషకత్వాన్ని సాధించాలన్న తమ పథకాన్ని మరికొంత విస్తరించారు.

ఈ పథకం ప్రకారం దేశం యావత్తూ కొన్ని నిర్ణీత ప్రాంతాలకింద విభజించబడుతుంది; ప్రతి ప్రాంతంలోనూ స్థానిక ప్రజల అవసరాలనూ అక్కడిఉన్న సహజవనరులనూ గమనించి అనువైన పరిశ్రమలను నెలకొల్పడం జరుగుతుంది:

ఈవిధంగా ప్రాంతీయ అవసరాలు తీరడమేగాక గ్రామీణ ప్రజలకు ఇష్టకరంగా పనికూడా లభిస్తుంది. ప్రతి ప్రాంతానికీ చట్టబద్ధమైన ప్రాంతీయ పారిశ్రామికాభివృద్ధిసంఘం ఒకటి ఏర్పాటుచేయబడుతుంది; ఈసంఘాలలోకి స్థానిక ప్రజల ప్రతినిధులనుకూడా కొందర్ని సభ్యులుగా చేర్చుకోడం అవుతుంది.

(3-వ పేజీ చూడుడు)

TWA TWA TWA TWA TWA TWA

టి డబ్లియు ఏ ప్రకటన
"అంబాసిడర్ ఫ్లైట్సు"
లండన్ పారిస్‌నుంచి అమెరికాకు

జనవరి మొదలు టి డబ్లియు ఏ "ఎంబాసిడర్ ఫ్లైట్సు" ప్రతివారం లండన్ పారిస్‌లనుండి న్యూయార్కుకు వెళ్ళును. బహు సౌకర్యకరమై భోగయోగ్యమైన ఈ సర్వీసుకు వదిదాలర్లు మాత్రమే అదనపు కర్చు అవుతుంది. మీరు న్యూయార్కుకు వెళ్ళదలచియుంటే మీ సౌకర్యం గురించుకొని టి. డబ్లియు ఏ "ఎంబాసడర్ ఫ్లైట్సు"ను పేర్కొనండి. ఎక్కడా ఆగకుండా పోయేవి ఇవి మాత్రమే.

ఎంబాసిడర్ ఫ్లైట్సు ఇచ్చే కొన్ని సౌకర్యాలు

* ప్రత్యేక శిక్షణ పొందిన కాబిన్ పరిచారకులు * ప్రత్యేక భోజనాలు
* బహు విశాలంగా ఉండేట్లు పరిమితమైన సీట్లు.



ప్రపంచప్రసిద్ధమైన టిడబ్లియుఏ కన్‌స్టలేషన్సు టి డబ్లియు ఏ లో ప్రయాణం చేస్తే అమెరికాలోని 60 పెద్దపట్టణాలకు అట్లాంటిక్ మీదుగా 44 ఫ్లైట్సులో మీరు కోరుకున్న విధంగా వెళ్లవీలుంది.
మీ ట్రావెల్ ఏజంటునుగాని టి డబ్లియు ఏ వారినిగాని చూడండి.

బొంబాయి: తాజ్ మహల్ హోటల్, ఫోన్ 35041-2.
మద్రాసు: 26, మౌంట్‌రోడ్డు, ఫోన్ 84166.
ఢిల్లీ: ప్రతాప్ బిల్డింగ్సు, కాన్నాట్ సర్కస్ ఫోన్ 8592.

TWA TWA TWA TWA TWA TWA

ఆంధ్ర, రాయలసీమ జిల్లాలలోని అన్ని ముఖ్య కేంద్రములలోను
ఈ నెల 16 వ తేదిన
బ్రహ్మాండమైన విడుదల

ఆంధ్ర, రాయలసీమజిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు
సరస్వతీ టాకీస్ లిమిటెడ్
విజయవాడ - గుంటూరు.

నైజాం డిస్ట్రిబ్యూటర్లు
జక్కా ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటర్సు
సికింద్రాబాదు.

†
దేవుడు ప్రేమ స్వరూపి.
ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను. వెలుగును, జలమును, గడ్డిని, చెట్లను, ఫలవృక్షములు మొదలైనవి సృష్టించెను. ఇవంత సృజించుటయే మనుష్యుల కొరకై ప్రేమచేత సిద్ధముగావేసెను. ఎంత ప్రేమ, నిన్ను నన్ను ప్రేమించెను. నమ్ము చున్నారా?
The Roses, Kotagiri, Nilgiris.

ప్రకటన
ఎస్టేట్సు అబాలిషన్ ట్రిబ్యూనల్,
విజయనగరం
O. P. No. 484 of 50.
పిటిషనరు: వెంకటగిరి రాజాగారు.
రెస్పాండెంటు: లంకా సత్యనారాయణ.
ఉమామహేశ్వరపురం అగ్రహారము ప్రస్తుతం డిపాజిటు చేసిన కాంపెన్‌సేషన్ మొత్తంలోనుంచి పిటిషనరుగారికి చేరవలసిన జోడీ బాకీలు యిప్పించకోరి పై పిటిషన్ దాఖలుచేసి వున్నారు.
ఇందున గురించి యెవరికిగాని ఆక్షేపణలు వున్నయెడల తే 16-2-51 దిన నెల్లూరు మన్సబుకోర్టులో పైకోర్టువారియెదుట హాజరై తెలుపుకోవలసినది.
టి. రంగస్వామి అయ్యంగారు,
పిటిషనరు తరపు అడ్వకేటు.
మద్రాసు, 27-1-51.

ప్రకటన
ఎస్టేట్సు అబాలిషన్ ట్రిబ్యూనల్,
విజయనగరం
O. P. No. 485 of 1950.
పిటిషనరు: వెంకటగిరిరాజాగారు.
రెస్పాండెంటు: యం. అదినారాయణరెడ్డి.
అద్దెముడి అగ్రహారమునకు ప్రస్తుతం డిపాజిటు చేసిన కాంపెన్‌సేషన్ మొత్తంలోనుంచి పిటిషనరుగారికి చేరవలసిన జోడీ బాకీలు యిప్పించకోరి పై పిటిషన్ దాఖలుచేసి వున్నారు.
ఇందున గురించి యెవరికిగాని ఆక్షేపణలు వున్నయెడల తే 16-2-51 దిన నెల్లూరు మన్సబుకోర్టులో పైకోర్టువారియెదుట హాజరై తెలుపుకోవలసినది.
టి. రంగస్వామి అయ్యంగారు,
పిటిషనరు తరపు అడ్వకేటు.
మద్రాసు, 27-1-51.

ప్రకటన
యెస్టేట్సు అబాలిషన్ ట్రిబ్యూనల్
విజయనగరము
O. P. No. 454 of 50.
పిటిషనరు: శ్రీ రాజా వెలుగోటి సర్వజ్ఞ కుమార కృష్ణయాచేంద్ర బహదూరువారు, రాజా ఆఫ్ వెంకటగిరి.
దగ్గవోలు అగ్రహారమునకు ప్రస్తుతం డిపాజిటుచేసిన కాంపెన్‌సేషన్ మొత్తం రు 4,814-0-0 లు నుంచి తమ భాగమునకు రావలసిన మొత్తము యిప్పించకోరి పిటిషనరుగారు యీ పిటిషను దాఖలుచేసి వున్నారు.
ఇందున గురించి యెవరికి గాని ఆక్షేపణలు వున్న యెడల 16—2—1951 తేదిన నెల్లూరు మన్సబుకోర్టులో పైకోర్టువారియెదుట హాజరై తెలుపుకోవలసినది.
టి. రంగస్వామి అయ్యంగారు,
పిటిషనరు తరపు అడ్వకేటు.
27-1-51. మద్రాసు.

ప్రకటన
యెస్టేట్సు అబాలిషన్ ట్రిబ్యూనల్,
విజయనగరము
O. P. No. 471 of 50.
పిటిషనరు: వెంకటగిరి రాజాగారు.
రెస్పాండెంటు: కోట సత్యనారాయణ.
గరిమెసపెంట అగ్రహారమునకు ప్రస్తుతం డిపాజిటు చేసిన కాంపెన్‌సేషన్ మొత్తములోనుంచి పిటిషనరుగారికి చేరవలసిన జోడీ బాకీలు యిప్పించ కోరి పై పిటిషను దాఖలు చేసివున్నారు.
ఇందున గురించి యెవరికి గాని ఆక్షేపణలు వున్న యెడల 16—2—1951 తేదిన నెల్లూరు మన్సబుకోర్టులో పైకోర్టువారి యెదుట హాజరై తెలుపుకోవలసినది.
టి. రంగస్వామి అయ్యంగారు,
పిటిషనరు తరపు అడ్వకేటు.
27-1-51. మద్రాసు.

ప్రకటన
యెస్టేట్సు అబాలిషన్ ట్రిబ్యూనల్,
విజయనగరము
O. P. No. 473 of 50.
పిటిషనరు: వెంకటగిరి రాజాగారు.
రెస్పాండెంటు: బరూరి సత్యనారాయణ.
పశువుగల్లు అగ్రహారమునకు ప్రస్తుతం డిపాజిటు చేసిన కాంపెన్‌సేషన్ మొత్తములో నుంచి పిటిషనరుగారికి చేరవలసిన జోడీ బాకీలు యిప్పించ కోరి పై పిటిషన్ దాఖలుచేసివున్నారు.
ఇందున గురించి యెవరికి గాని ఆక్షేపణలు వున్నయెడల 16-2-1951 తేదిన నెల్లూరు మన్సబుకోర్టులో పైకోర్టువారి యెదుట హాజరై తెలుపుకోవలసినది.
టి. రంగస్వామి అయ్యంగారు,
పిటిషనరు తరపు అడ్వకేటు.
27-1-51. మద్రాసు.

గంటల పంచాంగం

వికృతి సం॥ మాఘ శు॥ సప్తమి
1951 సం॥ ఫిబ్రవరి 13 మంగళవారం
సం॥ సప్తమి ప 1-16 భరణి సా 7-20 వర్జ్యం లేదు.
శు॥ అష్టమి ఫిబ్రవరి 14 బుధవారం
బు॥ అష్టమి ప 3-39 కృ రా 8-11 వర్జ్యం
ఉ 6-45 ల 8-33 కు.

ఆంధ్రపత్రిక
ఒకరేయని యొనరించిన నరవర,
యప్రియము తన మనంబున కగు దా
నొదుంకు నవిసేయుటవికి పరాయణము
పరమదర్మవథమం కెల్లన్. (మహాభారతము)
వికృతి సం॥ మాఘ శు॥ సప్తమి
మంగళ వారం

ప్రాంతీయ స్వయంపోషకత్వం

"ప్రతి చిన్నదానికీ ప్రభుత్వంమీద ఆధారపడి, అవని ఎప్పుడు జరుగుతుందా అని నిరీక్షిస్తూ కూర్చుండుటవల్ల ప్రయోజనంలేదు." అని ప్రధానమంత్రి మరొకసారి హెచ్చరిక చేశారు. స్వానుభవంపై ప్రజలు ఈ విషయాన్ని తెలుసుకునే ఉన్నారు. విషయం తెలుసుకొన్న తరువాత పండిట్ నెహ్రూ ఉద్బోధలను ఆకళింపు చేసుకొని అన్నింటికీ స్వయంశక్తిపైనే ఆధారపడేందుకు మాత్రం ప్రజలు ఇంకా అలవాటు పడలేదు. సాధ్యమైతే ఏ పనినైనా స్వయంగా చేసుకోవడం ఉత్తమమే. అసలు 'శక్తి' అనేదే లేనప్పుడు స్వయంశక్తిపై ఆధారపడినందువల్ల కూడా ప్రయోజనం ఏమీ ఉండదు. అలాంటి శక్తి ప్రజలకు కల్గించడానికే ప్రభుత్వం స్వాతంత్ర్యం వచ్చినప్పట్నుంచీ ప్రయత్నిస్తున్నది. ఆ ప్రయత్నాలు ఫలింపక పోవడంవల్లనే ప్రజల్లో నైరాశ్యం, నిస్పృహ హెచ్చిపోయినవి. అందువల్ల ఉన్న కొద్ది స్వయంశక్తీ హరించిపోయింది.

అందువల్లనే ప్రధానమంత్రీ, పరిశ్రమల మంత్రీ స్వయంశక్తిపై ఆధారపడ్డం నేర్చుకోవాలని ప్రజలకు ఎన్ని విజ్ఞప్తులు చేసినా ఉపయోగం లేకుండా ఉంది. విషయాన్ని హారీ కృష్ణ మహతాబ్‌గారు గ్రహించినట్లు, ప్రజల శక్తిని వృద్ధిచేయడానికి వారు సంకల్పించినట్లు బొంబయిలో మొన్న పత్రికా విలేఖరులతో జరిపిన గోష్ఠి వెల్లడిస్తున్నది. ఇప్పుడు పరిశ్రమలు దేశం అంతటా ఏర్పడి, అన్ని ప్రాంతాలవారి ఆదాయం వృద్ధిచెంది, కొనుగోలుశక్తి పెరిగితే నేగాని మోక్షం లేదని, పరిశ్రమలమంత్రి అభిప్రాయపడుచున్నారు. ఆ ప్రకారం ప్రాంతీయ స్వయంపోషకత్వ సాధనకు వారొక పథకాన్ని కూడా తయారుచేస్తున్నట్లు కన్పిస్తుంది.

ఇదివరకు ఎవ్వరూ గ్రహించని, గమనించని విషయాన్నే మీ వీరు కొత్తగా తెలుసుకొనలేదు. ఇప్పటివారు అధికారానికి రాకపూర్వం పరిశ్రమలస్థాపన, అభివృద్ధివిషయాన్ని విచారణ జరపడానికి అప్పటి అధికారవర్గం ఒక ప్రణాళిక సంఘాన్ని స్థాపించింది. ఆ సంఘం దాదాపు ఇలాంటి సూచనలనే ప్రతిపాదించింది. పరిశ్రమలస్థాపన విషయంలో ఆ పరిశ్రమలకు అవసరమైన ముడిపదార్థాలు సులభంగా ఎక్కడి లభ్యతనుబట్టో గమనించడం అవసరమే. ఆ విధంగా పరిశ్రమలస్థాపన నిర్ణయం జరగాలి. ఇంత వరకూ దేశంలో ఏర్పడిన పరిశ్రమలు ఈ దృష్ట్యా ఆయా ప్రాంతాల్లో స్థాపించబడినట్లు కన్పించదు. ఇటీవలనే ఈ విషయాలకు పారిశ్రామికులూ, ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నట్లు కన్పిస్తుంది. అయినా ఈ ధోరణిలో చెప్పుకోతగినంత అభివృద్ధి లేదు.

ఇటీవల రాష్ట్రప్రభుత్వాలు, ప్రధానంగా మన రాష్ట్రప్రభుత్వం, ఎవరు ఎక్కడ కొత్త ప్రాజెక్టుల నిర్మాణం జరగాలంటే వారు, అక్కడ ఆ ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన ధనాన్ని వసూలుచేయాలని సమాధానాలు చెప్పడం జరుగుతున్నది. ప్రాజెక్టులు లేనిప్రాంతాలు ఆర్థికంగా, పారిశ్రామికంగా వెనుకబడివుంటున్నవనీ, అక్కడి ప్రజలు ఆ ప్రాంతానికి అవసరమైన ప్రాజెక్టుల నిర్వహణకు ఎలాంటి ధన సహాయమూ చేయలేదనీ మన రాష్ట్రప్రభుత్వం ఇప్పటికీ గుర్తించలేదు. కేంద్రపరిశ్రమల మంత్రి సంకల్పించిన ప్రాంతీయస్వయంపోషకత్వాన్ని సాధించాలంటే రాష్ట్రప్రభుత్వాలు ఈ మనస్తత్వాన్ని విసర్జించాలి.

కేంద్రపరిశ్రమల మంత్రి శ్రీ మెహతాబ్ సంకల్పించిన పథకము సక్రమంగా, సమర్థతతో అమలు జరిగితే వారి ఆశయం సిద్ధింపగలదనడానికీ, దేశం ఇప్పటిలాగా హెచ్చుగా దిగుమతులపై ఆధారపడి ఉండనక్కర్లేదని నిస్సందేహంగా చెప్పవచ్చు. లోగడ అనేక పర్యాయములు ఈ రాష్ట్రంలో ప్రాజెక్టులు, కుటీర పరిశ్రమలు స్థాపించడం విషయంలో ఇలాంటి సూచనలనే చేసిఉన్నాము. ప్రతిజిల్లాకూ చట్టబద్ధమైన ఒక అభివృద్ధి సంస్థను స్థాపించి ప్రభుత్వం కొంత మదుపుపెట్టి హెచ్చు మొత్తాలను ఆ జిల్లాలోనే సేకరించి కార్యక్రమ నిర్వహణకు స్వార్థరహితులు, సమర్థులు అయినవారిని నియమించితే ప్రజాభ్యుదయకార్యాలకు ప్రజల స్వయంశక్తిని సంఘటితపరచడం సులభం కాగలదని తెలిపియుంటిమి. ఇది జరిగిఉంటే పరిస్థితులు నేడున్నంత అధ్వాన్నంగా ఉండేవి కావు. నిస్పృహా, నైరాశ్యంవల్ల ప్రజల్లో ఉన్న కొద్ది స్వయంశక్తి హరించిపోయేదీ కాదు.

కేంద్ర పరిశ్రమల మంత్రి మహతాబ్‌గారు ప్రాంతీయ స్వయంపోషకత్వ కార్యక్రమంలో ఇప్పుడు వెనుకబడి ఉన్న ప్రాంతాలకు ప్రథమ స్థానం ఇవ్వడం అవసరం. ఈ కార్యక్రమం సఫలం కావడానికి రాష్ట్రప్రభుత్వాల సహకారంకూడా అవసరం. యథార్థంగా కేంద్రప్రభుత్వం కంటే రాష్ట్రప్రభుత్వమే ఈ విషయంలో ఎక్కువ శ్రద్ధవహించవలసి వుంటుంది. ప్రజల దృక్పథంతో బాటు ప్రభుత్వ దృక్పథం కూడా మారితేగాని ఎన్నిపథకాలను తయారుచేసినా ప్రయోజనం ఉండదు. మెహతాబ్‌గారు ముందు ఈ దృక్పథం మార్పుకు కృషిచేయవలసి ఉంటుంది.

రక్షణపరిశ్రమలలో ఇటలీ ఫ్రాన్సుల సహకారం

చర్చలకు ఫ్రెంచి నాయకుల ప్రయాణం

పారిస్, ఫిబ్రవరి 11: రక్షణ పారిశ్రామిక రంగాల్లో ఇటలీ, ఫ్రాన్సులు సహకరించే విషయం మీదనూ, ముఖ్యంగా జర్మన్ ఆయుధధారణ సమస్యపై ఉభయ దేశాలూ ఒకేవిధానాన్ని అనుసరించేట్లు ప్రయత్నించడానికి గల అవకాశాల మీదనూ చర్చలు జరిపే నిమిత్తం ఫ్రెంచి ప్రధాని పైవన్, విదేశాంగ మంత్రి షుమాన్ నేటిరాత్రి ఇటలీకి బయలుదేరారు. వీరు శాంటామార్గరిటా (ఇటాలియన్ రివేరా)లో ఇటలీ ప్రధాని గాస్పెరీ విదేశాంగ మంత్రి సోర్జాలను కలుసుకుంటారు.

వారిచర్చలలోనూ ఈరెండు అంశాలు ముఖ్యమైనవి. (1) ప్రస్తుతం ఉభయదేశాల మధ్యనూ ఉన్న కస్టమ్స్ ఒప్పందాన్ని అమలు జరపటం. (2) యూరప్ ఉక్కు-బొగ్గు పరిశ్రమల పరీకరణకు షుమాన్ ప్రతిపాదించిన పథకాన్ని గురించి—దీని నమనుసరించి ఆల్జీరియా నుంచి ఇటలీకి ఇనుము ఖనిజం లభించే అవకాశం. (3) యూరప్ రక్షణ సమస్య—ముఖ్యంగా జర్మన్ ఆయుధధారణ పట్ల ఉభయదేశాలూ ఒకే విధానాన్ని అనుసరించ ప్రయత్నించటం.

వర్షాభావంవల్ల పలుచోట్ల పైర్లనష్టం

అసెంబ్లీలో రివెన్యూమంత్రి వివరణ: ఆహారస్థితిపై రోశయ్య విక్టోరియా ప్రకటన

మదరాసు, ఫిబ్రవరి 12: మదరాసు అసెంబ్లీలో నేడు ప్రశ్నోత్తరములకొరకు రెవిన్యూ మంత్రి గౌ॥ సీతారామరెడ్డిగారు దేశంలోని కాలనావ పరిస్థితులను గూర్చి ఈ విధముగా ప్రకటించిరి:

"మన రాష్ట్రంలో వరుసగ వర్షాలు లేకుండుట కిది నాల్గోయేడు. ఇందువల్ల చంగల్పటు, చిత్తూరు, ఉత్తరార్కాడు, రామనాథపురం జిల్లాలు పూర్తిగను, త్రిచినాపల్లి, కోయంబత్తూరు, నెల్లూరు, కడప, కర్నూలు, బళ్ళారి, అనంతపురం, దక్షిణఆర్కాడు, తంజావూరు, తిరుచునాపల్లి, మధురై, తిన్నవెల్లి, సేలం, కోయంబత్తూరు జిల్లాలలో కొన్ని భాగాలును నష్ట పోయినవి.

1950 డిశంబరు మధ్యభాగమునే యీ దుస్థితి గమనించి సిస్తురిమిషను, కిస్తు వాయిదాల గూర్చి యోచింప తగు శిఫార్సులు చేయ రెవిన్యూబోర్డు సభ్యులను, జిల్లా కలక్టరులను కోరితిమి. బోర్డు సభ్యులపుడే 10 జిల్లాలందు సంచారం ముగించిరి.

జిల్లాలవారీ స్థితి

శ్రీ కాకినాడ జిల్లాలో పాతపట్నం, పెద్దాపురం, సోంపేట, చీపురుపల్లి జమీందారీ తాలూకాలలో కొన్ని భాగాలు, రయిత్వారీ తాలూకాలన శ్రీకాకుళం, నరసన్నపేటలందు వరిపంట నెడినది. పంట బాగా నెడనిప్రాంతాల కోత పనులు జరుగుచున్నవి. రోడు ఇరిగేషను పనులందు కూలి దొరుకుచున్నది.

గుంటూరుజిల్లాలో వినుకొండ తాలూకాయందు వరిగి, చోళ్ళు పంట నెడినవి. ఇతర చోట్ల మెరకపంటకూడ అంత బాగులేదు. ఈ జిల్లాగూర్చి బోర్డు సభ్యుని నివేదికయింకా రాలేదు.

నెల్లూరుజిల్లాయందు కందుకూరు, కనిగిరి, పొదిలి, దర్శి, ఉదయగిరి తాలూకా మెరక భూములు, కావలిలో కొంతభాగం నెడింది. పొగాడు ప్రాజక్టుక్రిందతప్ప యితర పల్లం పంటలన్నీ నెడినవి. జొన్నలు, కంబులు చాల తక్కువ పండినవి. పశుమేతకు, మంచి నీటికి కరువులేదు. నష్టపడిన ప్రాంతాలకు ఆహారోత్పత్తి కార్యక్రమం కలెక్టరు సూచించెను.

చిత్తూరుజిల్లా అంతట ధాన్యంపంట నీరు లేక పుష్కలంగా నెడినది. పడమటతాలూకాలందుమాత్రం మెరకపంటలు బాగున్నవి.

త్రాగేనీరు, గడ్డి యిప్పుడుందికాని, రెండు మూడు నెలలలో దొరక్కపోవచ్చు. పనులు యిప్పుడు దొరుకుచున్నవి. పని లెక్కువ చేయ కలెక్టరు కోరబడెను.

కడపజిల్లాలో జమ్మలమడుగు, పులివెందుల, బద్వేలు, కమలాపురం తాలూకాలందు కొన్ని భాగాలు నెడినవి. కూలిపనులు దొరకుచున్నవి.

కర్నూలు జిల్లాలో బంగనపల్లి, కోయిలకుంట్ల తాలూకాలందు మెరకపంటలన్నీ నెడినవి. ప్రత్తి, వేరుశనగలాన్లే తక్కువ. కూలిపనులు, గడ్డి యిప్పుడు లభించుచున్నవి. పైనరు ఇరిగేషను పనులు, కుంటలు త్రవ్వించుట, రోడు పనులు కలక్టరు చేయించుచున్నారు. గడ్డికి ఋణాలు యిచ్చుట, అడవులు మేతకు వదలుట గూర్చి ఆలోచించుచున్నారు.

బళ్ళారి జిల్లాలో రాయదుర్గం, బళ్ళారి తాలూకాలందు పంట నెడింది. నీటి కరువు రాలేదు. అవసరమయినచోట్ల నూతులు లోతు చేయించుచున్నారు.

అనంతపురం జిల్లాలో తాడిపత్రి, కల్యాణదుర్గం తాలూకాలందు కొన్ని భాగాలు నష్టపడినవి. కూలిపనులు దొరక్క పోవచ్చు. రోడుపనులు ప్రారంభింప డివిజనలు ఇంజనీరు కోరబడెను.

అరకు జిల్లాలందు యిల్లే కొన్నింట పూర్తిగాను, కొన్నింట కొన్ని తాలూకాలందు మాత్రం పంటలు పోయినవి.

ఇప్పుడుపుడే కూలీలను యెక్కువగా వినియోగించే పెద్ద పనులను విశేషంగా ప్రారంభింప నవసరంలేదు. కాలం గడచిన కొలది అవసరమని తోచినపుడు తగు పనులు కల్పింతురు. నిరుద్యోగ పరిస్థితులు గమనించుచుండమని కలక్టరులు కోరబడిరి.

పూర్వంవలె కరువు పనులు ప్రారంభించి, ప్రత్యేక సిబ్బందిని నియమించి, అధికంగా ఖర్చు చేయుటకన్న, మామూలుగా పబ్లికు వర్కున్నవారు చేయించవలసిన పనులే, పంటలుపోయినప్రాంతాలందు ఎక్కువగాను, ముందుగాను స్థిరముగ జరిపించాలని ప్రభుత్వంవారు నిశ్చయించిరి. పైగా కరువు పనుల క్రింద వేసిన రోడ్లు అటు తరువాత జిల్లా బోర్డులవారు పరిచూడలేక చెడిపోవుచున్నవి. అందుచే యిపుడు స్థిరమయిన పనులు జరిపించి, ఆఖర్చు కరువుకోడుక్రింద కాక, సాధారణ ఖర్చులక్రింద చేర్చుచున్నాము.

పంటలు పోయినచోట్ల కిస్తు వసూలు వాయిదా వేయడమైనది. రిమిషను ఎంతో యివ్వాలో జిల్లా కలక్టరుల నివేదికలపై రెవిన్యూ బోర్డువారు ఆలోచించుచున్నారు. వారి శిఫార్సులు వచ్చినాక రిమిషను ఉత్తరువు చేయబడును. తక్కవి ఋణములు విరివిగా యిస్తున్నారు.

పసుమేతకు గడ్డి కరువు యిప్పుడు లేకున్నను, ముందు రాగలదు కావున, రిజర్వు అడవులను పశువులకు విడుచుట, గడ్డి రవాణా పోకర్యములు ఎక్కువ చేయుట జరుగుచున్నది.

మిలిటరీ గడ్డివాములు ఉపయోగింప కలక్టరుల కుత్తరువులిచ్చిరి. నూతుల నీరు చాలనిచోట్ల, నీలిలుపట్టయిలు లారీలద్వారాను, రైలుద్వారాను త్రాగే నీరు సప్లయిచేయ కలక్టరులు కోరబడిరి.

అవసరమయినచోట్ల బియ్యం రిలీఫ్ దుకాణాలు తెరవనెదరు.

కృష్ణ, గుంటూరు, ప. గోదావరి, రామనాదు, సేలం, తిన్నవెల్లి జిల్లాలలో నూలు సప్లయి కొరతగ నుంది. సేలం, పెడన, కప్పల దొడ్డి గ్రామాలందు చేతగాండ్రకు పనిలేనందున నగదు అనుదినం యిస్తున్నారు. వారికి పనికల్పించ కలక్టరులు కోరబడిరి. ప. గోదావరి, రామ్నాదులందుకూడ నగదు యివ్వడం గూర్చి ఆలోచిస్తున్నాము. ఈఖర్చు కగువు నిధనుండి. ఇట్టి సహాయం కేవలం తాత్కాలికం. నూలు సప్లయికి తగు యేర్పాటులు జరుగుచున్నవి," అని రెవిన్యూమంత్రిగారు తెలిపిరి.

ఆహారమంత్రి ప్రకటన

ఆహారశాఖామంత్రి గౌ॥ రోశయ్యవిక్టోరియా గారు ఆహారస్థితి, ప్రభుత్వం అవలంబిస్తున్న కొత్తవిధానాన్ని వివరిస్తూయిట్లు ప్రకటించిరి:

డిశంబరు ప్రారంభంలో జరిగిన చర్చ సందర్భమున సభ్యులకు పరిస్థితులన్నియు స్పష్టంగ విశదీకరించబడెను. నాలుగేండ్ల నుండి బుతు వర్షములు లేవు. 1950 లో మేలేమంటే అటుప్రకృతి వలె తుపానులేదు.

1950-51 సం॥ నందు బియ్యం 41.5 లక్షల టన్నులు, జొన్నలు 20 ల. ట. పండునని అంచనా వేయబడెను. అనగా 18½ ల. ట. మామూలు కన్న తక్కువన్నమాట. ఆగస్టు నుండి నవంబరు వరకు గడ్డుకాలము నందు నిరిటికన్న యీయేడు బియ్యం తగ్గినా, ఇతరములతో చేర్చి ఆహార ధాన్యాలు ఎక్కువగనే ప్రజలకు పంచి యిస్తిమి. అయినా కొన్ని గ్రామ సీమలందు రేషనింగు పద్ధతి విఫల మయినది.

తీవ్ర తరమగు ధాన్యసేకరణ విధానం వలన రయితులకు ఒత్తిడి కలుగుట, అవినీతికి అవకాశముండుటే కాక, వరిపంట ఎక్కువ చేయుటకు ఉత్సాహమే రయితులలో తగ్గిపోతున్నదని ప్రజలలో అభిప్రాయం ప్రబలినందున, ధాన్యసేకరణ విధానం మార్చి గ్రామవాసులకు కష్టం తొలగించితిమి. గ్రామసీమల రేషనింగ్ తొలగించుటకు అసెంబ్లీ ఆమోదించి యుండెను. తరువాత డిశంబరు మధ్యలో బొంబాయిలో జరిగిన ఆహార మంత్రుల సభయందు నిర్ణయం ప్రకారం ధాన్యాదుల కంట్రోలు నిలిపి యుంచాలి కాని, దాన్ని అమలు జరుపు విధానం రాష్ట్ర ప్రభుత్వ యిచ్ఛానుసారం విడువ బడినది. అందుచే రేషనింగు కొంతవరకు తొలగించుటకు యీ దిగువ పద్ధతి అనుసరించ బడినది:

జిల్లాలన్నీ కిరతరగతులుగ విభజించబడినవి.

1. అదనపుపంట జిల్లాలుఉభయగోదావరి, కృష్ణ, గుంటూరు, నెల్లూరు, తంజావూరు.
2. స్వయంసమృద్ధి జిల్లాలు-ద. ఆర్కాడు ద. కనరా, శ్రీకాకుళం.
3. ఇంచుమించు స్వయంసమృద్ధి-మధురై, తిరుచునాపల్లి.
4. పూర్తిగాలోటు-మదరాసు, మలబారు, నీలగిరి.
5. ఇతరలోటు జిల్లాలు మిగిలినవన్నీ.

పూర్తిగలోటుజిల్లాలలోధాన్యసేకరణ విషయంలోగాని, రేషనింగులోగాని ఎట్టిమార్పు ఉండదు.

అదనపుజిల్లాలలో పంట అధికంగానుండే భాగాలందే ధాన్యం సేకరించబడును. ఇతర చోట్ల సేకరణ జరుగదు. పెద్ద మునిసిపాలిటీలయందు దొంగవ్యాపారం అరికట్టుటకుగాను రేషనింగు పూర్తిగ అమలుజరుగును.

ఈ నగరాలకు ఆ జిల్లాలో సేకరించిన బియ్యమే సప్లయిచేయబడును. అదనంగా జొన్నలు, గోధుమలు, దిగుమతియైన సరకు రేషనుప్రాంతాలకు కావలసిందిమాత్రం సప్లయిచేయబడును. డెల్టా తాలూకాలనుండి లోటుతాలూకాలకు పంపబడును. పారిశ్రామిక కేంద్రాలందు, పంచాయతీలందు రేషను దుకాణాలు తెరవబడును. జొన్నలు, రాగుల సేకరణ యుండదు.

స్వయం సమృద్ధి జిల్లాయగు ద. కనరాలో మనిషికి దినానికి 1 పౌను చొ॥న సరిపోవు వరిపంట పండింది. ద. ఆర్కాడు. శ్రీకాకుళం జిల్లాలందు కొంచెం అదనంగా పండివలసింది. కాని, యీయేడు వానలుతక్కువగుటచే ఎగుమతికి చాలకున్న స్థానికంగా సరిపోయిన పంటగలదు. మునిసిపలు నగరాలలో పూర్తి రేషనింగు అమలు జరుగును. ఆజిల్లా సరికే సప్లయి చేయబడును. పంచాయతీ ప్రాంతాల పంటలేనివారికి పరస ధరల దుకాణాలు తెరవబడును.

ఇతర జిల్లాలన్నింట తీవ్రతర ధాన్య సేకరణ నిలిపివేసి, మునిసిపలు నగరాలందు మాత్రం పూర్తి రేషనింగు అమలు జరుగును. పారిశ్రామిక కేంద్రాలందు, పంచాయతీలందు రేషను దుకాణాలు స్థాపించి దిగుమతియైన జొన్నలు, గోధుమలు మాత్రం విక్రయింతురు. పూర్తిగపంటలుపోయిన జిల్లాలలోతాలూకా, పబు తాలూకా కేంద్రాలందు నంటనే యీ దుకాణాలు తెరవబడును. లోటు జిల్లాల వర్తకులు అదనపు జిల్లాలనుండి ధాన్యంకొని, బియ్యంకొనా పెర్మిటులపై దిగుమతి చేసుకొని అందు కొంత కలక్టరుకి యివ్వాలి. మిగిలినవి రేషనింగులేని ప్రాంతాల అమ్ముకోవచ్చును.

జొన్నలు, రాగుల సేకరణ జరుగును. యథేచ్ఛగ రవాణా చేసుకోవచ్చు.

ధరలు విపరీతంగా పెరిగిపోకుండుటకు, సరిగా ధరకు పంపకం జరిగేటట్లు చూచుటకు కలక్టరులకు అవసరమైన అధికారాలన్నీ ఒప్పంగబడెను. వర్తకుల వద్దగాని, ఉత్పత్తిదారులవద్దగాని దాచుకోకుండ వారించుటకై సరకు జప్తుచేయు అధికారం కలక్టరులకుండును. లైసెన్సు గలవారికి వర్తకం చేయాలి. ప్రభుత్వానికి లెక్కలు చూపాలి.

జొన్నలు, రాగుల సేకరణం రాష్ట్రంలో ఎక్కడ జరుగదు. మలబారు, నీలగిరి, మదరాసు లోటు జిల్లాలకు జొన్నలదిన సుతి ప్రభుత్వంవారే తేయుదురు. శ్రీకాకుళం, విశాఖ, ఉభయ గోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాలు ఒక ప్రాంతంగాచేసి, అందుజిల్లా నుండి యింకో జిల్లాకు పెర్మిటులపై వర్తకులు జొన్నలు, రాగుల రవాణాచేసు కొనవచ్చుగాని, ఎంతవరకు దిగుమతి చేసేరో కలక్టరుకి తెలవాలి. ఇతర జిల్లాలన్ని యిట్లే యింకో ప్రాంతంగ ఎంచబడినది.

ఈవిధానమంతియు జనవరిలో జిల్లాకలక్టరుల సభయందు చర్చింపబడెను. దీనివల్ల జిల్లాకుమార్కెటు ధరలు తగ్గునని కొందరనిరి. పెరిగినవని మరికొందరనిరి. ఈక్రొత్త విధానం ప్రజల కిష్టమయినట్లే విన్న పనులు వచ్చినవి. కొందరు విమర్శించిరి. సర్కారులందు కోతలయి, యిప్పుడిపుడే సరకు కదులుచున్నది గనుక, త్వరలో పరిస్థితులు సర్దుకోగలవు.

8 వారాల సరుకు గలదు

మదరాస్రాష్ట్రానికి బియ్యంలోటు 1951 లో 10 లక్షల టన్నులుండునని కేంద్రప్రభుత్వానికి విన్నవించగా 4 లక్షల టన్నులే ఆహారధాన్యాలు యివ్వగలమన్నారు. అవియు వచ్చుట కష్టమన్నారు. ప్రస్తుతం మనకు 8 వారాలకు సరిపడు సరకు గలదు. డిసెంబరు 23 తే 65,661 ట. ఉండెను. జనవరి 27 తేదీనాటికి 161,634 ట.లకు పెరిగింది. ధాన్యసేకరణ అదనపు జిల్లాలలో జరుగుచున్నది. నిలవా పెరుగగలదు.

అదనపు జిల్లా ప్రజలు కష్టం గమనించి తమ బాధ్యత బాగా నిర్వహించినపుడే లోటు ప్రాంతాల బాధలు తీరగలవు. రేషను ప్రాంతాలకు గ్రామాలనుండి దొంగతనంగా సరకు రానీయకూడదు. అపుడే గ్రామాలందు సరిపోవును. లోటుజిల్లాలందుగూడ ఎక్కువ పండినవారు యితరులకు యివ్వాలి. క్రొత్త విధానం జయప్రదంగా కొనసాగించుటకు మంత్రులు తోడ్పడెదరని నమ్ముచున్నాను.

కేంద్రప్రభుత్వంవారి నిర్ణయం ప్రకారం మొత్తం 12 అం॥ల రేషనులో ¼ తగ్గించి 9 అం॥లే రేషనుప్రాంతాల యిస్తున్నాం. కాని బియ్యంభాగం 6 నుండి 7 అం॥లకు పెంచితిమి. దిగుమతులు తగ్గినందున గోధుమ, జొన్న రేషను తగ్గించవలసివచ్చింది. త్వరలో యీ స్థితి తొలగగలదు" అని మంత్రిగారు తెలిపిరి.

సవరణ ప్రతిపాదనలు

మంత్రులు ప్రకటనలు పూర్తియైనతరువాత సభ్యులు కొన్ని సూచనలుచేస్తూ సవరణలను ప్రతిపాదించిరి.

శ్రీ ఆర్. వి. స్వామినాథన్‌గారు జిల్లాలలో పంటలు నష్టమైనచోట్లయందు పూర్తి శిస్తురిమిషను నివ్వవలెనని ప్రతిపాదించిరి.

శ్రీ కోటిరెడ్డిగారు కడప జిల్లాలో రిమిషను సొసగవలెనని ముఖ్యముగా దానిని మెట్టతాలూకాలకు వర్తింపచేయవలెనని ప్రతిపాదించిరి. కడపజిల్లాలో చౌకధర అంగళ్లను ప్రభుత్వము ఏర్పాటు చేయవలెననిరి.

డా॥ సామ్యూలుగారు దత్తమండలాలన్నిటిలో పూర్తి రిమిషను నివ్వవలెనని ప్రతిపాదించిరి.

మజీద్‌గారు ఆహారస్థితి క్లిష్టత నెదుర్కొనుటకు కేంద్ర ప్రభుత్వమునుండి 10 లక్షల టన్నుల ధాన్యము కోరవలెనని ప్రతిపాదించిరి.

సలాంగారు గ్రామాంతర రేషనింగును ప్రభుత్వంవారు తిరిగి అమలుపరచవలెనని ప్రతిపాదించిరి.

పలువురు సభ్యులు తమ తమ జిల్లాలలో చౌకధరల అంగళ్లను స్థాపించవలెనని ప్రతిపాదించిరి.

శ్రీ వైద్యనాథయ్యర్‌గారు మధురజిల్లా లోటుజిల్లా అయియున్నందున లెవీపద్ధతిగాని ధాన్యసేకరణగాని లేకుండా చూడవలెనని ప్రతిపాదించిరి.

ఈవిధముగా మొత్తం 50 సవరణలు ప్రతిపాదింపబడినవి.

రాజా ముత్తయ్యశెట్టిగారు రాష్ట్రంలో కఱవు స్థితి ఆహారకొరత దుర్భరముగా నున్నదనిరి. పలుజిల్లాలలో ఉత్తరార్కాడు, చిత్తూరు ప్రజలకు ఆహారము సప్లయిచేయలేకపోతే ఆహారశాఖ ఉండి కూడా ప్రయోజనము లేదనియు కేంద్రము నుండి రాష్ట్ర ఆహార మంత్రి ఏదో విధముగా ఆహారకోటా సాధించుటకు అక్కడ ధరనా యుండి ప్రయత్నించవలెనని చెన్నపట్టణములో ఉండవలసిన పని లేదనియు, యీ విధముగా చేయకపోతే మనకు కొద్దిరోజులలో ఆహారకొరత పరిస్థితి మరింత దుర్భరమై ఆకలిచావులు సంభవింపగలవనిరి. క్షామం మూలాన రైతులుపడియున్న నష్టమునకు ప్రభుత్వమువారు బాధ్యతగా రిమిషన్లు ప్రక

నోటీసు

తాడేపల్లి మునిసిపాలిటీ

దిగువన అయిటములలో ఒక్కొక్కటి సరాసరి రు 50/- లకు తక్కువగాను డిపాజిటులో 28-2-51 లోగా గవర్నమెంటుకు చెందునట్లు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

1. కర్రి పెట్రోలు పంపు లైటు ఎలిమినేటరు.
2. స్టీమరీ స్టవ్వులు.
3. క్లింటనులు.

స్పెసిఫికేషనులు విలువలు రు. 0-4-0 లు చొప్పున చెల్లించి పరిశీలించవలెను. పరిశీలించి పంపబడును. టెండర్లు పంపవలెను.

ఏ. కొండారెడ్డి,
కమీషనరు.

టెండరు నోటీసు

అనకాపల్లి మ్యూనిసిపాలిటి 1951-52 సంవత్సరమునకు

యీ దిగువ పనులను సప్లయిచేయుటకు ది 2-3-51 సాయంత్రం 3 గంటలవరకు సీల్డు టెండర్లు తీసికొనబడును. వివరములకు కమీషనరుగారికి వ్రాసుకొనవచ్చును.

(1) క్లింటరీలు, (2) స్టేషనరీసామానులు, (3) ఎండుగడ్డి తెల్లని, పన్నని, (4) ఉలవలు, (5) లిపుడు, (6) టైటింగు సామాన్లు, (7) కిరసనులైట్లకు మరమ్మత్తులు (8) పెత్తి బండ్లకు మరమ్మత్తులు (9) కన్సర్వేన్సీడిపోకు (1) సున్నము, ఇటుకలు వగైరా సప్లయిలు (10) పెట్రోలు (11) మలేరియాకి B (12) మోటాలిట్లు, గ్రీజు, (13) ఎద్దులకు నాడులు వేయుట, (14) రిజిస్టర్డ్ మ్యూనియులు, కైర్లు సప్లయిచేయుట మరియు మరమ్మత్తుచేయుట (15) నార, ఆముదము (15 A) వేరుసెనగ కింది (16) పీపాలు, కొగ్గులు, కెండిల్సు, నీలింగు వేక్సు, (17) డీలు పుడ్డుపెట్టెలు, (18) బట్టిబిల్లలు.

కమీషనరు.



స్వయం పోషకత్వ పథకం

(1-వ పేజీ తరువాయి)

ఏ ప్రాంతంలో ఏ పరిశ్రమలు కావలసునో ప్రభుత్వం ఏయే యంత్రాలను కొనాలో ఎంత ఆర్థిక సహాయం కావలెనో ఇత్యాది విషయాలన్నీ ఈ అభివృద్ధి సంఘాలే నిర్ణయించి ప్రభుత్వానికి సిఫారుసు చేస్తాయి.

ఇలాంటి పథకంవల్ల పాఠకపు జనానికే కాక విద్యావంతులైన యువకులకు కూడా జీవిక కల్పించినవారం అవుతాము.

ప్రభుత్వం ఈ పథకాన్ని గురించి త్వరగా యోచన చేస్తూవుందనీ, సాధ్యమైనంత త్వరగా ఈ వివరాలన్నీ నిర్ణయించి పథకాన్ని కార్యాచరణంలో పెట్టడానికి ప్రయత్నించగలనని మెహతాబ్‌గారు చెప్పారు.

ఈ పథకంకింద సాధ్యమైనంత వరకు గ్రామ ప్రజలవద్ద వున్న నిలవనాన్నే వినియోగపరచడానికి ప్రయత్నించ గలమనీ, గ్రామ ప్రజలవద్ద ధనం చాలినంత నిలవ వుండనే తన గట్టినమ్మకమనీ ఆయనచెప్పారు.

ప్రస్తుత పరిస్థితిలో పత్రికలు నిర్వహించవలసిన పని చాలా వుందనీ, పథకం చూడగానే లాభంలేదని చప్పరించి పారెయ్యకుండా ఆ పథకాన్ని జయప్రదంగా అమలు జరపడానికి అనువైన వాతావరణాన్ని పత్రికలు సృష్టించాలనీ, మెహతాబ్‌గారు విజ్ఞప్తి చేశారు.

దేశంలోని వివిధ రాజకీయపక్షాలు కూడా ఈ పథకాన్ని నిర్వహించటంలో తోడ్పడాలని కోరారు.

ఇండియాకు అమెరికన్ ధాన్యంసప్లయిసమస్య

(1-వ పేజీ తరువాయి)

ప్రెసిడెంట్ హూవర్, రిపబ్లికన్ ప్రముఖుడు సెనేటర్ టాఫ్ట్, సెనేటర్ మెకార్తీ మొదలైన వాళ్లు ఆహార సప్లయిని సమర్థించటంవల్ల పథకం తప్పకుండా సాగి పోగలదనే వారు నమ్ముతున్నారు.

ఏప్రిల్‌లో రవాణా మొదలు?

ప్రభుత్వం ప్రస్తుతం వేసుకున్న పథకం నెరవేరితే ఏప్రిల్‌నాటికి ఇండియాకు ఆహార రవాణా జరుగుతూ ఉండగలదని తెలుస్తున్నది.

మిలటరీ కాంపుపై కమ్యూనిస్టుల కాల్పులు

మహబూబాబాద్, ఫిబ్రవరి 10: సుంబ్రాతిమరుసు రైల్వేస్టేషనుకు 5 మైళ్ల దూరములో, రంగాపురము పెదతాళ్లగడ్డ గ్రామములవద్దనున్న మిలిటరీ కాంపుపై మొన్నరాత్రి షుమారు 10 గం. కు కమ్యూనిస్టులు కాల్పులు జరిపినారు. ఎవరికీ ప్రమాదము జరుగలేదు. మరల వెంటనే కమ్యూనిస్టులు వెళ్లిపోయారు. (స్వ. వి.)

హిందూ మహాసభ

హిందూమహాసభ మదరాసు శాఖ పార్లమెంటరీ బోర్డు కార్యదర్శిగ వి. మహాలింగయ్యర్‌గారు ఎన్నుకోబడిరి.

'ప్రపంచశాంతే భారతదేశలక్ష్యం'

అంతర్జాతీయ పరిస్థితి అంధకారబంధురమైవున్నదని నెహ్రూహెచ్చరిక: పార్లమెంటులో ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: భారతప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఈవేళ పార్లమెంటులో ప్రభుత్వ విదేశాంగవిధానాన్ని గురించి ప్రకటనచేస్తూ, "కమ్యూనిస్టుచైనాను దురాక్రమణదారుగా గర్హిస్తూ అమెరికా ప్రతిపాదించిన తీర్మానం కొరియా సమస్యమీద జరుగుతున్న రాయబారాలను, అంతేకాదు ఆసియా సమస్యా పరిష్కారానికే విఘాతం కలిగించింది; అయితే ఈ విఘాతం తాత్కాలికమైనదే కాగలదని నా విశ్వాసం. విషమాన పడివున్న ఈనాటి పరిస్థితులు ఇకముందు క్రమేపీ సుముఖంగా పరిణమించగలవని మనమంతా హృదయపూర్వకంగా ఆశిద్దాం: కాని దురదృష్టవశాత్తు ఈ క్షణాన ఆ ఆశకు ఆస్కారం అట్టే కనిపించటంలేదు;" అన్నారు.

"కాలగతివల్ల నేమి, విధివిధానం వల్ల నేమి భారతదేశంమీద ఈనాడు ఒక బ్రహ్మాండమైన బాధ్యతపడివుంది. ఈ బాధ్యతను మనం కావాలనుకున్నా తప్పించుకోలేము. ఏదో విధంగా మనకు చేతనైనంతమట్టుకు ఈ బాధ్యతను మనం మోయక తప్పదు. యీ కర్తవ్య నిర్వహణలో మనం ఆదినుంచి ఏసూత్రాలను, ఏ లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని పని చేస్తూ వచ్చామో వాటిని మాత్రం దృక్పథంనుంచి తొలగిపోనివ్వకూడదు. ఈ ద్వేషం వల్ల గాని, భయంవల్ల గాని, ఏదో తాత్కాలిక ప్రయోజనాన్ని ఆశించి గాని మనకు ప్రియతమమైన ఈ లక్ష్యాలనుండి ఒక్క అంగుళం గనక మనం అడుగు పక్కకు వేశామో, అంతకన్న ఘోరమైన విపత్తూ, దురదృష్టం మరొకటి వుండదు. అనిశ్చితమైన భవిష్యత్తుకోసం వర్తమానాన్ని తాకట్టుపెట్టి, మనకిమనం ద్రోహం చేసుకోకూడదు. కనక, సర్వప్రపంచంతోను సఖ్యతా సౌహార్దాలను సాధించడమూ, ప్రపంచశాంతీ అనేమన ఈ పురాతన లక్ష్యాలకెల్ల కావలసూ అంటి పెట్టుకొని వుండడానికి మనం ప్రయత్నించుకుగాక. అన్నిటికంటే ముఖ్యంగా ఒకటి పెట్టుకోవాలి. ఆవేళ దురభిమానాలకు దూరంగావుంటూ, ఏమరుపాటుసైనా తప్పటడుగు వెయ్యకుండా నిత్య జాగరూకతతో వుండడానికి మనం ప్రయత్నించాలి.

పరిస్థితి అత్యంత ప్రమాద భరితంగావుంది. ఈప్రమాద భరితంగా వుండడం మనబక్కరికే కాదు; మనకంటేకూడా ఇతర రాజ్యాలకే ఎక్కువగా ప్రమాదకరం. కాకపోయినా ముందుముందు ఎలాంటి ఘోరమైన ప్రమాదం వచ్చినా దానిని ఎదుర్కొవడానికి నిర్భీకులమై మనం అంతా ఐకమత్యంతో నిలబడగలమని ఆశిస్తున్నాను."

పండిట్ నెహ్రూ ప్రకటన పాఠం :-

సభవారు మొదట్నుంచీకూడా విదేశ వ్యవహారాలంటే యెంతో శ్రద్ధచూపుతూ వస్తున్నారు. ముఖ్యంగా ప్రపంచంలో ఏర్పడివున్న ప్రస్తుత విషమావస్థలో అంతర్జాతీయ రాజకీయ సంఘటనలను గురించి సభికులకు ఎప్పటికప్పుడు సవివరంగా నివేదిస్తూ వుండడం నావిధి. కనక, పార్లమెంటులో నేను క్రితంసారి ఉపన్యాసం చేసిన దగ్గరనుంచి ఇప్పటివరకు జరిగిన ప్రధాన సంఘటనలన్నీ ఒకటి తరవాత ఒకటిగా మీకు యిప్పుడు వివరించగోరుతున్నాను. పత్రికలవల్ల సభికులు ఆయా సంఘటనలన్నీ స్థూలంగా ఇదివరకే తెలుసుకొని వుంటారు. కాని, సంఘటనలు ఒకదానిమీద ఒకటి అనవసరంగా వంట వంటనే వచ్చి పడుతున్నప్పుడు ఇవాళ జరిగిన విషయాలు రేపేపాటికే మరిచిపోయినా ఆశ్చర్యంలేదు.

అయిదు నారాలక్రితం కామన్వెల్తు ప్రధానుల సమావేశానికి హాజరవటానికి నేను లండన్ వెళ్లాను. ఆసమావేశంలో జరిగిన రహస్య సంప్రతింపులను నేడిక్కడ వివరించకూడదు.

కాని, ఆ సంప్రతింపుల సారాంశాన్ని క్లుప్తంగా సూచిస్తూ సమావేశాంతాన చేసిన ప్రకటనను మీరంతా చదివేవుంటారు. సమావేశంలో మేము చర్చించిన అన్నివిషయాల మీదా సభ్యులందరికీ ఏకాభిప్రాయం వుండడం సాధ్యంకాదు. ఏ విషయంమీదనైనా ఒకరు ఒక దృక్పథంనుంచి మాట్లాడితే, ఇంకొకరైనా అంతకంటే కాస్త భిన్నమైన దృక్పథంనుంచీ మాట్లాడివుండవచ్చు; అంతేగాని ఏవిషయంలోను ఒకరి అభిప్రాయానికి, ఇంకొకరి అభిప్రాయానికి మధ్య చెప్పదగ్గ భేదంమాత్రం ఏమీ కనిపించలేదు.

లక్ష్యాలలో నేమి, దృక్పథాలలో నేమి ఒకరి కొకరికి అంత సన్నిహిత సంబంధ సాదృశ్యాలు కనిపించడం నిజంగా ఆశ్చర్యకరం.

సంక్షుభితమైయున్న నేటి ప్రపంచంలో శాంతిని సంస్థాపించడం యెలాగు? అన్నదే ఆ సమావేశంలో మేము విచారించిన ప్రధానమైన విషయం.

ప్రపంచ పరివ్యాప్తంగా మరో సంగ్రామం వస్తే దానివల్ల యెంతటి భయంకరమైన విపర్యాసాలు కలుగగలవో మేమంతా స్పష్టంగా గుర్తించాము; ఇలాంటి విపత్తు రాకుండా వారించడానికి మాలో ప్రతిఒక్కరం తమ సర్వశక్తులూ ధారపోయడానికి తీర్మానించుకున్నాం.

యుద్ధంవస్తే, కొద్దో గొప్పో ప్రతి ప్రాంతానికీ దెబ్బ తగులుతుంది; కాని అందరిలోకీ ఎక్కువగా కష్టాలకు గురి అయ్యేది యూరప్ ప్రజలు. వీరు ఇదివరకే రెండు ప్రపంచ సంగ్రామాలతో సలిపిలిగా సలిగి పోయి ప్రాణావశిష్టులై వున్నారు. ఈమానవ సృష్టులు వారి మనస్సులలో ఇంకా పచ్చిగానే వున్నాయి.

ఇదంతా గమనించి ఇలాంటి ఘోర విపత్తును ఎలాగైనా సరే ఈసారి పునరావృత్తం కానివ్వకూడదనే దృఢనిశ్చయంతో ప్రధానమంత్రులు సంప్రతింపులు జరిపారు. మళ్లీ ఇలాంటి విపత్తు రావడమే సంభవిస్తే, తమకు నిజంగా గర్వకారణమైన తమ యూరోపియ సంస్కృతి నామరూపాలు లేకుండా రూపం పోవడం తథ్యమని వారంతా స్పష్టంగా గుర్తించారు.

కాని ఈ విషయ విచారణలో యూరప్‌తోపాటు కొరియాకూడా జతపడివుంది.

పరస్పరం భీకరంగా సంఘర్షిస్తున్న రెండు ప్రచండమైన సేనావాహినుల మధ్య పడి కొరియా నలిగిపోతోంది; నిమిష నిమిషానికి కొరియా భస్మరాసులు ధ్వంసఘాళి గుట్టలు గుట్టలుగా పేరుకు పోతున్నాయి. యుద్ధంవస్తే ఒక్క యూరోపుకే అది అలుముకోదు; యావత్తు ఆసియా దాని దావానలంలో చిక్కుకుంటుంది.

ఇది యిలా వుండగా; జర్మనీ పునరాయుధారణ సమస్య ఒకటి చాలా తీవ్ర స్వరూపం తాలుస్తోంది. దేశరక్షణకోసం పునరాయుధీకరణావసరం అని ఒకపక్షం వాదిస్తే, అది తమ స్వదేశ భద్రతకు భంగకరం అనీ మరోపక్షం వాదిస్తోంది. యూరప్‌లో ఈనాడు ఈ సమస్యే అన్నిటికంటే ప్రధానమైన సమస్యగా పరిణమించింది. ఈ సమస్య చివరికి ఎలా పరిష్కారం అవుతుంది, అన్నదానిమీదనే అనేక ప్రధానమైన ఇతర విషయాలు ఆధారపడివున్నాయి. ప్రపంచశాంతి నిలుస్తుందా నిలవదా అనేది చాలవరకు దీనితోనే తేలిపోతుందని చెప్పవచ్చును.

ఏతావతా, కొరియా సమస్యను దూరప్రాచ్యానికి సంబంధించిన ఇతరసమస్యలను గనక పరిష్కరించ గలిగితే, అంతర్జాతీయ రంగంలో ఏర్పడివున్న వైరస్యం చాలవరకు తొలగిపోగలదని అప్పుడు తక్కిన సమస్యలు సమరసంగా పరిష్కరించుకోవడానికి సావకాశం చిక్కుతుందని భావించి లండన్ సమావేశంలో మేము ఈ దూరప్రాచ్య సమస్యలకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాము. యుద్ధగతిని గమనిస్తే, విజయం అటో యిటో చెప్పనా తేలిపోయేటట్టుగాకూడా లేదు. కనక ఎలాచూసినా రాయబారాలద్వారా సమస్యా పరిష్కారం చేసుకోడంకన్న ఉత్తమమైన మార్గం ఇంకోటిలేదు. యుద్ధవిరమణ సాధించినతరవాత కొరియాను ఏకీకరించాలనీ, దేశమంతటా నిర్బంధరహితంగా ఎన్నికలు జరిపించాలనీ, ప్రజలే తమ భవిష్యత్తును తాము నిర్ణయించుకొని తమ ప్రభుత్వాన్ని తాము ఎన్నుకొనేటట్టు చెయ్యాలనీ కూడా సమావేశంలో సర్వసాధారణంగా అభిప్రాయపడ్డాం. కాని, ఒక విషయంమీద మాత్రం వాదం వచ్చింది. యుద్ధవిరమణ ముందా? లేక దూరప్రాచ్య సమస్యల పరిశీలనకు కొన్ని ప్రాథమిక సూత్రాలు నిర్వచించుకొని ఆపస్పందంమీద యుద్ధం విరమించాలా? అన్నదే ఈ ప్రశ్న. ఈ దూరప్రాచ్య సమస్యలలో ముఖ్యమైనది తైవాన్, కైరో పాట్స్‌డామ్ ఒప్పందాలను అనుసరించి తైవాన్‌ను తనకు ఇచ్చెయ్యాలని చైనా కోరుతోంది. ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వం కూడా ఇవ్వాలని అడుగుతోంది. చైనా ప్రజాప్రభుత్వానికి ఐక్యరాజ్యసమితిలో ప్రవేశం ఇవ్వాలని భారతప్రభుత్వం ఏడాదిక్రితంనుంచే వాదిస్తూవస్తూన్న విషయం సభికులంతా ఎరిగిందే. ఈ విషయాన్ని అయినా వున్నదున్నట్టు గుర్తించడం అవసరం. ఆ గుర్తింపువుంటే చైనా ప్రజా ప్రభుత్వానికి సమితిలో ప్రవేశం ఇవ్వకతీరదు. అదిగాక ఇలా ప్రవేశం ఇవ్వటం ఐక్యరాజ్యసమితి సూత్రాలకు అనుగుణమైన చర్యేగాని మరొకటికాదు.

నిజం చెప్పవలసివస్తే, చైనాకు ప్రవేశం ఇవ్వకపోవడం అనే ఈ పొరపాటు ఏ అదృష్టవశానో చెయ్యకుండా వుండివుంటే, ఈ నాడు కనిపిస్తున్న సమస్యలసేకం అసలు రానే రాకపోవును.

లండన్‌లో ప్రధానుల సమావేశం జరుగుతున్నప్పుడు సమితి త్రిసభ్యసంఘం (యుద్ధవిరమణ సంఘం) ఒక తీర్మానంలో దూరప్రాచ్యంలో పరిష్కార సూత్రాలను సూచించింది. ఈసూత్రాలు ఎంతో జాగ్రత్తగా సార్వభౌమయినంతవరకూ ఉభయపక్షాల న్యాయసమ్మతులేమయిన కోరికలకు అనుగుణముగా తయారుగు చేయబడినవి. యుద్ధవిరమణ,

(2-వ పేజీ చూడుడు)

క్రీడారంగం

మద్రాసు కాస్మాపాలిటన్ క్లబ్బు టెన్నిస్

మద్రాసు, ఫిబ్రవరి 12: మద్రాసు కాస్మాపాలిటన్ క్లబ్బు టెన్నిస్ టూర్నమెంటులో నిన్న జరిగిన ఆటల ఫలితాలిట్లున్నవి.

ఫుటబాలు డబుల్సు: ఎ. ఇ. నోబుల్, ఎ. కె. ఉదయశంకర్‌లు, వి.ఎస్. పంతులు సి. రామకృష్ణులను ఓడించిరి. టి. కె. రామనాథన్, ఆర్. కృష్ణదేవులు, రామిరెడ్డి, ఎం. ఎస్. అప్పారావులను ఓడించిరి. టి. కె. రామనాథన్, ఆర్. కృష్ణదేవులు ఆర్. ఎల్. జెస్ సీన్, ఎం. ఎ. ఎం. రామస్వామిలను ఓడించిరి.

మిక్స్‌డ్ డబుల్సు: మిస్ అప్పాచూ, ఎస్. కృష్ణస్వామిలు విజయనగరం రాజకుమారిణి బోలినేనలను ఓడించిరి. మిసెస్ లోబో, టి. బి. బాలగోపాల్‌లు ఇందిరా సాంబశివన్, ఎస్. రాజదేవలను ఓడించిరి.

స్త్రీలు సింగిల్సు: పద్మావతీశేషన్, మిస్. అప్పారావును ఓడించెను.

ప్రెస్‌క్లబ్బు టేబుల్ టెన్నిస్

మద్రాసు, ఫిబ్రవరి 12: మద్రాసు ప్రెస్ క్లబ్బు టేబుల్ టెన్నిస్ టూర్నమెంటులో నిన్న జరిగిన ఆటల ఫలితాలిట్లున్నవి.

సింగిల్సు:—కె. ఎస్. నరసింహన్, టి. డి. పార్థసారథిని; ఆర్. పార్థసారథి, ఎస్. స్వామినాథన్‌ను; ఓడించిరి. (క్వార్టరు ఫైనల్) కె. ఎస్. నరసింహన్, ఆర్. నరసింహన్‌ను ఓడించెను.

డబుల్సు:—ఎం. పి. రాధాకృష్ణన్, జి. జనార్దన్‌లు, ఆర్. శ్రీనివాస్, టి. డి. పార్థసారథిలను ఓడించిరి.

హాండీకాప్ డబుల్సు:—ఆర్. పార్థసారథి, ఎం. జడ్. ఆజీజీలు టి. సీతారామాచారి, ఎస్. రంగరాజన్‌లను ఓడించిరి.

చిత్తూరు హాకీ టూర్నమెంటు

చిత్తూరు, ఫిబ్రవరి 12: మోహన్ స్మారక హాకీ టూర్నమెంటు సెమీఫైనల్సులో సుంగంబాకం యంగ్‌స్టర్సు జట్టువారు మలబార్ స్పెషల్ పోలీసు జట్టును ఒక గోలు చేసి ఓడించి ఫైనలుకు వచ్చిరి. ఈఆట మొన్న సాయంకాలం జరిగినది.

దక్షిణ భారత జోనల్ స్నూకర్

మద్రాసు, ఫిబ్రవరి 12: నెల్లూరి ఆంధ్రమహాసభవారు నడుపుతున్న దక్షిణభారత్ జోనల్ బిలియర్డ్సు, స్నూకర్ టూర్నమెంటులో నిన్న స్నూకర్ ఆటయందు చునీలాల్, డి. షా, ముంతాజ్ అలీని ఓడించెను. స్కోరు 63-32, 54-27.

మద్రాసు రేసులు

మద్రాసు, ఫిబ్రవరి 12: నిన్నగిండీలో జరిగిన సుఖ్ఖుపుం దెయుల ఫలితములిట్లున్నవి.

[ఫెరన్‌హిల్ ప్లేటు 1 మైలు, 1 కపుంటర్ బాబీ 2 గ్లాడ్ అనీ, 3 కోల్టుహోల్టర్. టోట్ రూ 110 గెలుపునకు. రు 38, 16 స్థానములకు.

[మచిలీపట్నం ప్లేటు 6 ఫ. 1 దివింజల్. 2 ఫిలక్. 3 ఆల్కావిటా. టోట్ రు 56 గెలుపునకు రు 18, 30 14 స్థానములకు.

[అజాద్ ఇండియాప్లేట్ 6 ఫ. 1 పడ్డింగ్ జే. 2 జొనాథన్. 3 ఆల్మా. టోట్ 82 గెలుపునకు. రు 32, 26 స్థానములకు.

[ఆర్. సి. టి. సి. కప్ 10 ఫ. 1 అండర్ గ్లాస్ 2, ఫండర్ 3, సిసిలీటోట్ 72 గెలుపునకు రు 20, 28, 18 స్థానములకు.

సిల్కకప్ 1 మైలు, 1 డార్క్‌సన్, 2 విండ్సర్ టైట్, 3 పాపెట్ టోట్ రు 36. గెలుపునకు రు 14, 30, 38 స్థానములకు.

పూనాప్లేట్ 6 ఫ, 1 పాప్, 2 గేఫెయిర్, 3 సన్నీ టోట్ రు 34. గెలుపునకు రు 12, 26, 12 స్థానములకు.

డబుల్ టోట్‌లో 159 టిక్కెట్లకు రు 186 ల వంతున, ట్రిబుల్ టోట్‌లో 82 టిక్కెట్లకు రు 656 ల వంతున వచ్చినది.

జగ్గరాజుగారి గౌరవార్థం విందు

మదరాసు శాసనసభకు యిటీవల ఎన్నుకొనబడిన శ్రీ వాడ్రేవు జగ్గరాజుగారి గౌరవార్థం శనివారం పుదులందు హోటల్లో సహకార సంస్థల ఉద్యోగులందరు కలసి అల్పాహారపు విందుచేసిరి. వి. వి. గిరిగారు అధ్యక్షతవహించిరి. టి. ప్రకాశం, మునుస్వామి పిల్లైగార్లు జగ్గరాజుగారిని అభినందించిరి. వారు ఉచిత రీతి బదులు చెప్పిరి.

పాకిస్తాన్‌తో వాణిజ్యం

బట్టల ఎగుమతి విధానం

బొంబాయి, ఫిబ్రవరి 11: భారతప్రభుత్వ వాణిజ్యశాఖామంత్రి శ్రీ కృష్ణ మెహతాబ్‌గారు నేటిరాత్రి యిక్కడి పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ, ఇండియా పాకిస్తాన్ల మధ్య మళ్లీ త్వరలోనే వ్యాపార వాణిజ్యాలు ప్రారంభం కావలసని ఆశిస్తున్నానని, అలా జరిగితే దేశంలోని బట్టలమిల్లులకు అదనంగా ఇంకో ఒకటి రెండులక్షల బేళ్లప్రతిపత్తిగల దనంటితెప్పించి పెట్టగలవని అనుకుంటున్నానని అన్నారు.

ఎగుమతి దిగుమతి కంట్రోలు, నిర్వహణలోవున్న లోపాలేమిటో పరిశీలించి వాటిని పరిష్కరించడం కోసమే తానిక్కడికి ముఖ్యంగా వచ్చానని మెహతాబ్‌గారు చెప్పారు.

వస్త్ర పరిశ్రమకు పీజైనంతవరకు దిబ్బ తగలకుండానే బట్టల ధరలను తగ్గించే విధంగా వుండడానికి ప్రయత్నించటం అవసరమని మెహతాబ్‌గారు అన్నారు. ఈవేళ వున్న పరిశ్రమదారుల తరఫున ఒక రాయబారవర్గం వచ్చివున్న ఎగుమతులను ఇంకా పెంచాలని మంత్రిగారికి విజ్ఞప్తిచేశారు. తీవ్రమైన పరిశ్రమకు కొరగా మిగిలిపోయే వున్నంతా ఎగుమతి చేయనిస్తానని, తీవ్రపరిశ్రమదారులను రావించి వారికంతా వున్నకొద్దీ విచారిస్తానని మంత్రిగారు సమాధానం చెప్పారు.

ప్లాస్టిక్ వస్తుపరిశ్రమదారులవిన్న పానికిసమాధానమిస్తూ, దిగుమతి కంట్రోలు, నిర్వహణ లైసెన్సులు మొదలైన వాటి విషయంలో వారు చేసిన ఫిర్యాదులను శ్రద్ధగా యోచిస్తామన్నారు. ముడిరబ్బరు ఖరీదు పెరుగుతుందనీ, రబ్బరు విషయమై టారిఫ్ బోర్డువారు తయారు చేసిన నివేదికను ప్రభుత్వం పరిశీలిస్తూవుందనీ మెహతాబ్‌గారు వల్లడించారు.

తరవాత బట్టల ఎగుమతి విషయం ప్రస్తావిస్తూ, బట్టల ఎగుమతి కిక వచ్చే సంవత్సరం దాకా కొత్త లైసెన్సులు మంజూరు చేయబడవనీ ఇదివరకు వచ్చిన దరఖాస్తులుమాత్రం పరిశీలించి 20 కోట్ల గజాలకు సరిపడ్డ లైసెన్సులు ఇవ్వబడతాయనీ చెప్పారు. లోగడ 100 కోట్ల గజాల గుడ్డకు లైసెన్సులు మంజూరు చేయబడ్డాయి; కాని ఈ 120 కోట్ల గజాల గుడ్డ ఏణ్ణర్థంమీద ఎగుమతి అయేట్టు చూడ్డం అవుతుంది, అంటే ప్రతి ఆరేసి నెలలకు 40 కోట్ల గజాల చొప్పున ఎగుమతి చేయడం అవుతుంది. ముతక మగ్గరకం బట్టల యెగుమతికి త్వరలోనే ఒక పథకం తయారు చేయబడుతుందనీ చెప్పారు.

మేజర్ యం. జి. నాయుడు మృతి

శ్రీమతి సరోజినీదేవి భర్త

హైదరాబాదు, ఫిబ్రవరి 12: సరోజినీ నాయుడుగారి భర్తయైన మేజర్ యం. గోవిందరాజులునాయుడుగారు, యీ మధ్యాహ్నము గం. 12-15 ని. లకు స్వగృహంలో మృతినొందారు. వీరి వయస్సు 84 సంవత్సరాలు. ఇటీవల కొన్నాళ్లుగా గుండెజబ్బుతో బాధపడుచున్నారు. గతరాత్రి గుండెపోటు తీవ్రమై, మరణహేతువైనది. నాయుడుగారి ఏకైకపుత్రుడు డా॥ జైసూర్య తండ్రిమరణ సమయంలో దగ్గర ఉన్నాడు. కీర్తిశేషులు పద్మజానాయుడు, లీలామణినాయుడు, తండ్రి మరణించిన కొద్దిసేపటికి ఢిల్లీనుంచి విమానంలో వచ్చారు.

నాయుడుగారి మరణవార్త వినగానే, అధికార, అనధికార మిత్రులు చాలామంది, వారి స్వగృహమునకు వచ్చారు. అంత్యక్రియలు సాయంత్రం నాలుగు గంటలకు జరుగుతవి.

మేజర్ నాయుడుగారు, వైద్యులుగా చాలా ప్రఖ్యాతిపొందారు. 60 ఏండ్లుగా ప్రాక్టీసుచేస్తూ, అనేక విధాలుగా ప్రభుత్వ కొలువులో పనిచేశారు. చాలాకాలంగా హైదరాబాద్ ప్రజాజీవితంలో ప్రసిద్ధ వ్యక్తులుగా ఉన్నారు.

మద్రాసు ధరలు

మదరాసు, ఫిబ్రవరి 12:

బంగారు-వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరన

1-5 ఎత్తడబొమ్మ సేల్సుటాక్సుతోసహా	రు. 77-4-0
పెటా బంగారు తులం	114-0-00
మూన బంగారు	112-12-0
పీపువెండి తులం	100-5 (రెడి)
193-0-0 వెండి తులం 1-5 1-15-6.	

వేరుశనగ: (531 పౌ 1-5 ఎక్సుకోస్తా గిడ్డంగులు మెడిస్ - సేల్సుటాక్సుతో సహా) కొత్తది కోర మండల్ రు. 220-0-0
వేరుసెనగ మూన ఎక్సుపెల్లర్ బిలో 3% యస్. యస్. ఎ. రు. 460-0-0
పెంకాయ మూన (37½ పౌనులు గల దబ్బా) ఒకటికి క్విలా రు. 41-12-9

ఆముదం

500 పౌనులు గల బారెల ఒకటికి "నరసారావుపేట" 540-0-0

B.E.W.
ENGINEERS

మెషిన్ కట్ గీర్సు
స్పర్, బెవెల్ లేదా హెలికాల్.
వైట్ మెటల్ బేరింగులు ట్రాక్టర్లకు.
వీలైన్సు బ్రెయిలర్లు
టెక్స్‌టయిల్ మెషినరీ విడిభాగములు
ఎలక్ట్రిక్ & అక్సాటిలెన్ వెల్డింగ్.

బిన్నీస్ ఇంజనీరింగ్ వర్క్సు లిమిటెడ్
Grams: "BINEW" స్ప్రింగ్‌హౌజ్ రోడ్డు మద్రాసు Phone: 3088 & 2558

కోట్లకొలది
జనుల బాధ నివారిణి
తలనొప్పి, జ్వరము, పండ్లనొప్పి, నొప్పి నొప్పి, కీళ్ళనొప్పి మరియు నరముల నొప్పినుండి శీఘ్రనివృత్తి

ఫినాసిటిన్, క్వినైన్, కఫీన్, అసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్ యీ నాల్గు బాధనివారణ ఔషధుల కలయికచే అనాసిన్ వన్నెకెక్కినది. వెల విషయములో యిది సామాన్యులకుకూడ చాలా అందుబాటులో నున్నది. బాధను అతి శీఘ్రముగాను, సులభముగాను నిర్మూలించుటలో దీనికిదియే సాటి. ఇట్టి దివ్యౌషధము ప్రతి షాపులోను విరివిగా దొరుకునపుడు, మీరు అనవసరముగా బాధనొందుట సమంజసముగాదు. కాన ఎల్లప్పుడు మీవద్ద అనాసిన్ ను ఉంచుకొనుడు.

అనాసిన్
TRADE MARK REGISTERED
బిళ్లలు

14 మాత్రల ట్యూబులయందు, 50 మాత్రల సీసాలందు, 2 మాత్రల పాకెటులందు

ఇంప్రిమాటో తయారుచేయువారు: జియోఫ్రిమానర్సు అండ్ కంపెనీ లిమిటెడ్, బొంబాయి 1. సైల్‌హాల్ ఫార్మకల్ కంపెనీ, న్యూయార్క్, యు.యస్.ఏ. వారిపద్ధనుండి లైసెన్సు పొందబడినది.

Kronachi

ప్లాస్

సర్వోత్తమ మైనది



మూన్ 10½' రౌండ్గోల్డు
అడుగుభాగం ఉక్కుకల చేతనడియారం
15 జూనల్ల లీవర్ మూవ్‌మెంటు
కుషన్ లేక బ్లాక్ అద్దాలు
రు. 70

పి. ఆర్ & సన్స్ లిమిటెడ్
మద్రాసు

అప్పులు తీసుకోండి

మీకు నగదు అప్పులు ఏర్పాటు చేయబడును.
వెంటనే వ్రాయండి.

RELIABLE CIRCULATION Co,
Post Bag No. 64, Calcutta 1.

దంత వైద్యులు చెప్పుచున్నారు:

కాల్గేట్
టూత్ పౌడరు

2 నిముషముల దినచర్యతో
దంతములను ప్రకాశ
వంతముగాను మిక్కిలి
శుభ్రముగాను
వుంచును



1. ఉదయము, రాత్రినమయములలో రెండు నిముషములు కాల్గేట్ టూత్ పౌడరుతో దంతధావన చేయుడు.
2. అన్ని భాగములను అవగాహనముండు, లోపల, నమలు పళ్ళకు, దంతములను బాగా చూడు రోజుల లోపల శోభనములయను.
3. ఎప్పుడు విరుగక్కడ దూరముగా శోభనమను.

దంతములకు మంచిది—మరియు
దుర్వాసనకు మంచిది!

బాగా శోభనములచే పోడ్డపొడి ఈ నడ్డతనవల్ల మలవ మగా పోవును. దంతములను నిలువుగా శుభ్రముచేసి, స్వభావసిద్ధముగా మెరిసునట్లు చేయును.

దంతవైద్యుని సలహా ప్రకారము
నేడే దీనిని వాడుడు!

పెద్దవైన తీసుకొన్నచో లాభదాయకము.

"కాబోయే మంత్రులా"?

నా రక్షణలోనున్నవారికి ఆహారపరిస్థితులు గాని వాతావరణ పరిస్థితులుగాని అభివృద్ధికి అంతరాయాన్ని కలిగింపవలేవు. బుద్ధి బలమున దేశ కల్యాణానికి చేయూత నీయగలగు కాబోయే మంత్రులా అను సందేహము ఆసందము ఆశ్చర్యము గలిగిస్తాను. పిల్లలు పుట్టినప్పటినుండీ నా రక్షణలో నుంచండి. మీ బిడ్డల ఆరోగ్యాభివృద్ధి బాధ్యత నాపై నుంచుకొని మీకు విశ్రాంతి నిస్తాను.

మనదేశపు మూలికాశక్తి ప్రకటనకై పిల్లల వైద్యమున ప్రత్యేక నిపుణులు యిమ్మిడి సత్యనారాయణ రిజిష్టర్డు ఇన్‌డియన్ మెడికల్ ప్రాక్టీషనరు గారిచే తయారుకాబడి పదునైదు వత్సరములనుండి మండలపాపులందేగాక అన్ని అంగళ్లలోను 1, 4½, 8 ఔన్సుల ప్యాకింగులో అమ్మబడుచున్నాను. నేడే నన్ను తీసుకెళ్లండి మీ బిడ్డల రక్షణకు. ఇట్లు

జె. డబ్ల్యు డిపోవారి గ్రైప్‌టానిక్

విక్రయము: వి. ఎస్. నారాయణ సన్స్
మెయిన్. ఒ కాకినాడ వారిది.

టెండరు నోటీసు

గుంటూరు మునిసిపాలిటీ

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, తే-3-1951-వ తేదీ సోమవారము సాయంత్రము 4 గంటలవరకు శ్రీ కనిమిషనరు గారిచే 1951-52 సంవత్సరమునకు గుంటూరు మునిసిపాలిటికి కావలసిన వస్తువులు అనగా స్టేషనరీ, మోటారు ఆయిల్సు, లైటింగు మరియు కన్సర్వెన్సీ సామానులు వగైరాలకు టెండర్లు పిలుస్తూ తీసుకొనబడును. హాజరుఅయిన టెండర్లదారులు మునిసిపల్ ఆఫీసులో 7—3—1951-వ తేదీన సాయంత్రము 3-30 గంటలకు శ్రీకనిమిషనరుగారిచే తెరువబడును. టెండరు పెట్టదలచినవారు ఏ అయిటమునకు కట్టవలసిన ధరావతు కట్టి మరి పెట్టవలెను. టెండరు పెట్టదలచిన అయిటములకు పూర్తి వివరములు గల స్పెసిఫికేషనులను తెల్పుచు, నాంట్రాక్టు కూడా పంపవలెను. తిరిగివచ్చు, మరణము ఆఫీసుదెరుక్క పనిచేయు కాలములో వచ్చి టెండరు కొనవచ్చును. టెండర్లకు సంబంధించిన నోటీసు కోరిన యెడల ఉచితముగా పంపబడును.

బి. రవీంద్రనాథ్,
27—1—51. కమీషనరు,
మునిసిపల్ ఆఫీసు, గుంటూరు.

రేడియో

ఫిబ్రవరి 14 బుధవారం

విజయవాడ

ఉ. 7 తెలుగున వా॥ 7-15 సంగీత శకుంత. 7-30 శిష్టు ప్రభాకర కృష్ణమూర్తి శాస్త్రి. 8 ఆంగ్లమున వా॥ 8-15 గీత వలి భావగీతాలు పి. రామారావు.

మ. 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు. 1 చిత్రవాణి (రి) లైలానుజ్జా, కీలు సర్రం, కృష్ణప్రేమ, జీవితం, గొల్లభామ, సాజక్, రామరాజ్య, పహాలేఅద్దీ. 1-30 ఆంగ్లమున వా॥ 1-40 గానసుధ(రి) టి. ఎన్. స్వామినాథపిళ్లై వేణువు. 1-50 తెలుగున వా॥ 2 వేణువు నిలయ విద్వాంసుడు. 2-15 ఉన్నతపాఠశాలా విద్యార్థులకు. 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు.

సా. 5-30 జెహాతా రాజారావు వీణ. 6 ఆంగ్లమున వా॥ 6-10 హిందీలో వా॥ 6-20 స్థానిక ప్రకటనలు వాతావరణము. 6-30 గ్రామస్థుల కార్యక్రమం ప్రభుత్వ ఆరోగ్య శాఖవారి ప్రసంగం. కొండల్లో కోనల్లో గేయము విశేషాలు ప్రకటనలు ధరలు, వాతావరణము. 6-50 తెలుగున వా॥ 7 గ్రామస్థుల కార్యక్రమం మూలదాసరి (ఆముక్త మాల్యద) పురాణకాలక్షేపం. 7-30 భావగీతాలు సి. రామారావు. 7-45 మద్రాసు (బి) వలె. 8 శిష్టు ప్రభాకర కృష్ణమూర్తి శాస్త్రి. 8-30 జెహాతా రాజారావు వీణ. 9 ఆంగ్లమున వా॥ 9-15 శ్రోతలుకోరిన పాటలు (రి). 9-30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ 7 స్వాగతము 7-30 జి. సి. లక్ష్మయ్య వీణ 8 ఆంగ్లమున వా॥.

మ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 మహిళా మండలి తెలుగమున 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 ఫిలిం సంగీతం (రి) 2-10 (బి) వలె 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు తెలుగమున 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు తెలుగమున 4-30 పాశ్చాత్య సంగీతం (రి).

సా 5-30 వి. కె. బి. రాజు చిల్లులు 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము ఆంగ్లమున 6-20 రాజం వైద్యనాథన్ 7 గీతమంజరి (రి). 7-30 జంత్రి సమ్మేళనము 7-45 తెలుగు ప్రసంగం 8 లలిత కల్పకం 8-30 గంధర్వకోట ఎన్. కృష్ణమూర్తి 9 ఆంగ్లమున వార్తలు 9-15 ఆంగ్లమున ప్రసంగం 9-30 (బి) వలె 10-30 ముగింపు.

మద్రాసు (బి)

ఉ. 7 తెలుగున వా॥ 7-15 మధురమణి అయ్యర్ (రి). 7-30 (ఎ) వలె.

మ. 12 కార్మికుల కార్యక్రమం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు ప్రపంచ పర్వతశ్రేణులు అట్లాస్ పర్వతములు ప్రసంగం ప్రశ్నలు జవాబులు పాఠశాల దినచర్య 1 గీతమాలిక (రి) 1-30 (ఎ) వలె. 1-40 ఫిలిం సంగీతం (రి). 1-50 తెలుగున వా॥ 2 గోటువాద్యము నిలయవిద్వాంసుడు 2-15 ఉన్నతపాఠశాలా విద్యార్థులకు. విద్యార్థుల సమావేశము అన్నిటినురించి మిడిమిడి జ్ఞానం మేలా? కొన్నిటిగురించి సంపూర్ణ జ్ఞానం మేలా చర్చ పాల్గొనువారు: డి. బి. శ్యామలరావు. విద్యార్థులు హిందీపాఠము 4 ప్రాథమిక పాఠశాలావిద్యార్థులకు ప్రపంచ నిచిత్రములు మాసోలియం ఆఫ్ హెలికార్బిసస్ ప్రసంగం బడిలో నాటకశాల మాయజిబ్బా సంగీతపాఠము.

సా. 5-30 (ఎ) వలె 6-20 సాయం సంగీతం (రి). 6-30 గ్రామస్థుల కార్యక్రమం ప్రభుత్వ ఆరోగ్యశాఖవారి ప్రసంగం కొండల్లో కోనల్లో గేయము విశేషాలు ప్రకటనలు, ధరలు, వాతావరణము. 7-30 (ఎ) వలె. 7-45 రాష్ట్ర పరిపాలనా విషయాలు. ప్రసంగం. 8-0 మన్నారుదాసవిలాసము. యక్షగాన నాటకము. కథకులు నేలటూరి వెంకటరమణయ్య. నటనటవర్గము. రావు బాలసరస్వతీదేవి. టి. జి. సరస్వతి, వి. లక్ష్మి, పి. రంగనాయకి, పి. లీల, మానవ పెద్ది సత్యనారాయణ, జి. యస్. స్వామి. 9-0 (ఎ) వలె. 9-30 వి. విశల్ రావు. వేణువు. 10 శాస్త్రీయ సంగీతం (రి). 10-30 ముగింపు.

హైద్రాబాద్

ఉ 7-0 తెలుగువా॥ 7-15 హిందీలో నేటి కార్యక్రమసమీక్ష. 7-20 వలెలిక్ వాద్యము 7-30 వి. పి. రామమూర్తి. 8-0 ఆంగ్లమున వా॥ 8-15 ఖయాల్ శకుంతలా కులకర్ణి, 8-30 గీత్. ఆఘాసర్వార్. 8-40 ఖయాల్ భజన్ శకుంతలా కులకర్ణి.

మ 12-30 దాద్రా ఘజల్ (రి). 1-0 తుమ్రీయా (రి). 1-10 స్వర మంజరి (రి). 1-30 ఆంగ్లమున వా॥ 1-40 నాద తరంగిణి (రి). 1-50 తెలుగున వా॥

సా 5-30 హిందీలో పిల్లల కార్యక్రమం. 6-0 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు. 6-20 ఘజల్ నీత్ ఆగా సర్వార్. 6-35 దాద్రా-కన్నయాలాల్. 6-45 గ్రామసీమ భజన గోష్ఠి. 7-0 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ పల్లెపదావళి బృందగానము వ్యవసాయ విషయములు సంభాషణ విశేషాలు మార్కెట్ ధరలు వాతావరణము. 8-15 ఆంగ్ల ప్రసంగం కె. హెచ్. సుబ్బయ్య. 8-30 ఖయాల్ శకుంతలా కులకర్ణి. 8-45 తుమ్రీ ఘజల్ కన్నయాలాల్. 9-0 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 మీరు కోరిన పాటలు (రి). 10-15 ముగింపు.

ఉద్యోగుల మార్పు

ఎస్. వెంకట్రామయ్యగారు, జిల్లా మునసబు మదరాసు రెంటు కంట్రోలరుగా నియమింపబడిరి.

కె. ఎస్. వెంకట్రామనుగారు విశాఖపట్నం వాలీసు అసిస్టెంటు సూపరింటెండెంటుగా నియమింపబడిరి.

ఎం. లక్ష్మీనరసుగారు, కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారిగ నియమింపబడిరి.

ప్రభుత్వ వ్రాజక్టులకు ప్రజల మద్దువు

పొదుపు ప్రచార సభయందు సర్ సి. పి. గారి సూచన

మదరాసు, ఫిబ్రవరి 11: "ప్రభుత్వంవారు తలపెట్టిన నిర్మాణ కార్యములు ప్రాజక్టులన్నింటికి ప్రజలు కార్మికులు, చిన్న పెట్టుబడి దారులు విధిగ మద్దువు పెట్టి, దేశాన్ని స్వయం పోషకం చేయుట చాల అవసరము" అని సర్ సి. పి. రామస్వామయ్యరు గారు, నిన్న సాయంకాలం రాజాజీ హాలులో జరిగిన జాతీయపొదుపు ప్రచారపక్షం ప్రారంభ సభ యందు అధ్యక్షతి వహించి నుడివిరి. సభకు కొన్ని వేలమంది వచ్చిరి. గవర్నరు ప్రధానమంత్రి ఆర్థికమంత్రి దేశముఖు మున్నగు వారు సందేశముల నంపిరి. మన దేశానికి అమెరికా నుండి పెట్టుబడి వచ్చుట తగ్గినదని, అమెరికనులు జంకుతున్నారని బ్రిటిషువారు తమ దేశంలోనే ఆయుధోత్పత్తికి ఎక్కువగ వచ్చించాలి కనుక, మనకు పెట్టుబడి యివ్వలేరని, అందుచే ప్రజలే ప్రభుత్వమునందు విశ్వాసం ఉంచి ప్రాజక్టులకు పెట్టుబడి పెట్టాలని హెచ్చరించిరి.

ఇదివరకు ప్రభుత్వానికి ఋణం కావాలంటే గొప్పవారు అరగంటలో ఋణాలిచ్చేవారు. ఇపుడు గొప్పవారలా యివ్వడం లేదు. వారి వద్ద డబ్బే లేదంటున్నారు. మధ్యతరగతివారు, కార్మికులే తమ రాబడిలో మిగుల్చుకొనుట అలవాటు చేసుకొని, నేనింస్సు సర్టిఫికేటుల ద్వారా దాచుకొని, ప్రభుత్వానికి పెట్టుబడి పెట్టాలి. సాలుకి ప్రతిఒకడు 4 అణాలు దాచియిచ్చినచో 3000 లక్షల ప్రజలవద్ద సాలునకు 750 లక్షలు మిగులును. ఆరీతిగా డబ్బిచ్చి ప్రభుత్వానికి తోడ్పడాలి." అని సర్ సి. పి. గారు తెలిపిరి.

శ్రీ గోపాలరెడ్డిగారు ప్రసంగించుచు, పూర్వకాలం రాజులకు ప్రజలు ఉచితంగా పనులుచేసి ధర్మసత్రాలు, దేవాలయాలు, బావులు కట్టుటకు తోడ్పడేవారు. ఇపుడు అట్లు సేవచేయ నిర్బంధం చేయలేము. కనుక, డబ్బు దాచియిచ్చి ప్రజలు ప్రభుత్వానికి తోడ్పడాలనిరి. ప్రభుత్వంవారు 40 కోట్లు ముళ్ళమయిన ప్రాజక్టులకు ఖర్చు చేసిరి. ఈ యేడు 15 కోట్లు, వచ్చే యేడు రూ. 20 కోట్లు వెచ్చింతురు. అందువల్ల 1958 నరికి 10 లక్షల ఎకరాలు ఎక్కువ సాగగును. దాని కంతకు ప్రజలు ఋణమిచ్చి తోడ్పడవలె ననిరి.

కొనురాజనాడరు, శ్రీమతి అమ్మన్నరాజ సి. ఆర్. శ్రీనివాసను, ఎస్. ఎ. అయ్యస్వామిచెట్టిగార్లు కూడా ఉపన్యసించిరి.

రాజమండ్రిలో రామకృష్ణ మఠప్రతిష్ఠ

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 9: స్థానిక ప్రముఖులు దువ్వూరి రామకృష్ణరావుగారు సుమారు నాలుగులక్షల విలువగల ఆస్తి నిచ్చి యిచ్చుట రామకృష్ణమఠ పావనకారణభూతులైరి. నిన్న స్వామీ మాధవానందాజీమహారాజ్ గారిచే మఠ ప్రతిష్ఠ జరిగినది. ఈ సందర్భమున చెరుకువాడ నరసింహం పంతులుగారు ప్రసంగించుచూ ధనికులు తమ ఆర్జితములను మానవసేవకై వినియోగించి తమ జన్మలను సార్థకమొనరించుకొనవలెననిరి. ప్రస్తుత ప్రపంచ పరిస్థితులలో నేర్పడిన భీభత్సమునకు మూల కారణము రాజ్యాధికారములు కలవారి లో నేర్పడియున్న స్వార్థమేనని తెలిపిరి. రామకృష్ణ మఠనిర్వాహకులవంటి నిస్స్వార్థులే ప్రజారాజ్యస్థాపనకు ఉత్తమ సాక్షులనిరి. ప్రభుత్వ ఆర్ట్సు కళాశాల ప్రిన్సిపాలు కె. వి. పున్నయ్యగారు, రామకృష్ణ మిషన్‌వారు అధ్యాత్మిక కృషితో సంతుష్టినొందక సంఘసేవమునకై కూడా పాటుపడుచుండుట కుహర్షించిరి. భమిటిపాటి కామేశ్వరరావుగారు ప్రజలు మిగిలిన ధర్మాల నన్నింటినీ పాటించి జీవనప్పుడు కనీసము సత్యవ్రతము నైనా పాటించ మనని హెచ్చరించిరి.

స్వామీ మాధవానందాజీ మహారాజ్ గారు దువ్వూరి రామకృష్ణ రావుగారి ఔదార్యమును ప్రశంసించిరి. రామకృష్ణ పరమహంస బోధలు ఏ ఒక్క జాతికిగాని, ప్రాంతమునకుగాని ఉద్దేశించి చేసినట్టివి కావనియు, ఎట్టి దశలోనున్న ఏ మానవుడైననూ వాటిని అలంబనముగా గైకొనగలనని యు చెప్పిరి. నందూరి బంగారయ్యగారు స్వామిగారి ఆంగ్లోపన్యాసమును తెలుగు చేసిరి. బి. కురంగేశ్వర రావుగారు రామకృష్ణ పరమహంస జీవిత కథను హరికథాగానము చేసిరి.

గుంటూరులో జనాభా లెఖ్ఖల కార్యక్రమం

గుంటూరు, ఫిబ్రవరి 10: గుంటూరులో జనాభా లెఖ్ఖలను తయారు చేసే కార్యక్రమం, నిన్నటి నుంచీ ప్రారంభమైనది. మునిసిపల్ కమీషనర్ బి. రవీంద్రనాథ నాగారు యీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 133 గురు ఎన్యూమరేటర్లు, 88 మంది సూపర్వైజర్లు యింకు నిమిత్తం ప్రత్యేకంగా నియోగింప బడినారు.

సోంపేట తాలూకాలో కరువుపరిస్థితి

సోంపేట, ఫిబ్రవరి 10: సోంపేటతాలూకా కాంగ్రెస్ కార్యదర్శి యిలా ప్రకటిస్తున్నారు:

"ఈ సంవత్సరం సోంపేట తాలూకాలో పంటలు నష్టపడినవి. ఈ తాలూకా తీరు ప్రాంతమని ప్రభుత్వం ప్రకటించింది. ధాన్య సేకరణ లెవీ పద్ధతి పనుచేసించిజరుగుచున్నది. వయ్యి వెగువులకుపైగా, మరమ్మతులేకుండా ఉన్నవి. పడిగం కొలువను తెచ్చి వంటలనిందిగా 25 సంవత్సరాలుగా రైతులు కోరుచున్నారు. కాని యింతవరకు ఫలించలేదు. ఇప్పుడు కేంద్ర ఆహార శాఖ ఉపమంత్రి తిరుమలరావుగారు వచ్చినపుడుకూడా రైతులు విన్నవించుకొన్నారు. కాని యింతవరకు ప్రయోజనం కన్పించలేదు. తోడాప్రాంతంలో కార్మికులు పనిలేక, తిండిలేక అలమటిస్తున్నారు. కాబట్టి సోంపేటలో ఇరిగేషన్ పనుల విషయమై ప్రభుత్వం శ్రద్ధ వహించగలదని ఆశిస్తున్నాను.

హైదరాబాదు మాజీ సైనికుల పునరావాస కల్పన

ప్రణాళిక అమలుకు రు. 15 లక్షలు వ్యయము కాగలదు

హైదరాబాదు, ఫిబ్రవరి 10: హైదరాబాదు సైన్యములోని 4,200 మందిని ఉద్యోగములనుండి తొలగించు విషయమై రేపు ఢిల్లీలో జరుగనున్న ముఖ్యమంత్రుల సమావేశములో చర్చించనున్నారు. సంస్థాన ముఖ్యమంత్రి ఎం. కె. వెల్లోడీగారు ఢిల్లీ చేరియున్నారు.

ఈ విధముగా ఉద్యోగములను కోల్పోవు వారికి పునరావాసములు కల్పించు పథకములను తయారు చేయుటకు గాను లోగడ కార్మికమంత్రి వి. బి. రాజుగారి అధ్యక్షతను ఒక సంఘ మేర్పడి యుండెను. ఈ సంఘము తయారు చేసిన ప్రణాళికలో సైనికోద్యోగుల బర్తరపు పోలీసు చర్యతో ఆరంభమైనదనియు, అక్టోబరు 1949 నుండి ఏప్రిల్ 50 లోగా 2,500 మంది, 51 లో మొదటి అర్ధభాగములో 3,100 మంది ఉద్యోగములనుండి తొలగింప బడిరని తెలివియున్నారు. మూడవ దశలో ఇంకా 2 వేలమంది తొలగింప బడిరి. 1951-52 లోనే సంస్థాన సైన్యము రద్దు కావలెనని నిశ్చయింపబడి యున్నందున మిగిలిన 49,000 మందిని త్వరలో తొలగించవలసియున్నది. దఫ దఫాలుగా ఉద్యోగముల నుండి తొలగింప బడినవారి మొత్తం 12 వేలు.

ఉద్యోగములను గోల్పోయినవారి అభిరుచులను గూర్చిన వివరములతో వారిపేర్ల జాబితాలను తయారు చేయమని పునరావాస శాఖ డైరెక్టరు గారిని కోరియుండిరి. వారు యిప్పటివరకు 4871 మంది పేర్లను నమోదు చేసియుండిరి. వీరందరికి ప్రభుత్వ కార్యాలయములలోనూ, పారిశ్రామిక వ్యవస్థలలోనూ, వ్యక్తుల సంస్థలలోనూ ఉద్యోగములను కల్పించెదరు. ఇవిగాక ప్రభుత్వమే సహకార పద్ధతులపై స్థాపింపనున్న కొన్ని సంస్థలలో పీరికి సాంకేతిక, వృత్తి విద్యలలో శిక్షణ నిచ్చుచూ అజికొలమున వస్తూత్పత్తిని కల్పించెదరు.

పై సంఘమువారి సూచనలను సరించి 1,750 మందికి ప్రభుత్వోద్యోగముల నిచ్చెదరు. 970 మందికి సాంకేతికశిక్షణ నిచ్చెదరు. 110 మందికి శిక్షణతోబాటు వస్తూత్పత్తి జరుగు కేంద్రములలో పనులు దొరకును. 1,000 మందికి ఇతర వ్యాపకములుచూపెదరు.

సంస్థానప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తయారుచేసిన జాబితాలనుబట్టి 3,489 ప్రభుత్వోద్యోగములలో కాళీలు ఏర్పడగలవు. వీనిలో 50% మాజీ సైనికులకు ప్రత్యేకం కెదరు.

బట్టలమిల్లులు, కచిగూడ సాంకేతికశిక్షణ కేంద్రము, వస్త్రములనేత శిక్షణకేంద్రము, 'ప్రజాటూల్సు కార్పొరేషన్', అడిమిశాఖలలో సాంకేతికవృత్తి విద్యలలో శిక్షణ పొందు 970 మందికి మాసమునకు రు. 40 మొదలు 50 వరకు ఉచితవేతన మిచ్చెదరు. ఇందుకై రు. 2,90,000 వ్యయము కాగలవు.

శిక్షణ వస్తూత్పత్తులు ఏకకాలమున జరుగు కేంద్రములను రు. 3,62,000 ల వ్యయముతో నేర్పరచి, అందు 110 మందికి ఆవాసము కల్పించెదరు. ఈ కేంద్రములలో తయారు కాగల వస్తువుల విక్రయముద్వారా రు. 1½ లక్షల ఆదాయ ముండగలదని అంచనా వేసిరి.

ఇవికాక పటాన్‌చెరువు, హిమయత్ సాగర్, అమ్మగుడ, జమ్మయత్ సైజాన్ మహబూబ్‌లలో వ్యవసాయక కేంద్రముల నేర్పరచి అందు 4 వేల మందికి వృత్తులు కల్పించెదరు. పైవానిలో పేటివలనను ఉద్యోగములు పొందనివారిని 20 మంది చొప్పున జట్టులుగా ఏర్పరచి, ఈ జట్టులను తుంగభద్ర, కదము, రామగూడెము, చెండు నూతి, రాజులబండ ప్రాజెక్టు నిర్మాణములలో కూలీలుగా నేర్పాటుచేయుదురు. ఇట్టి పది జట్టులచే బిడాస్‌లో అడవుల పెంపకము జరిపింతురు.

ఒకేసారి రు 15 లక్షలు, సాలుకరి రు 7 లక్షలు వ్యయముకాగల ఈ కార్యక్రమము పునరావాసశాఖ డిప్యూటీ అసిస్టెంటు డైరెక్టర్ల పర్యవేక్షణలో నుండగలవు.

వి.బి. రాజుగారి సూచననుసరించి అనేకలలో సామూదాయిక వ్యవసాయిక కేంద్రముల ఏర్పాటుజరిగినది. ఇప్పటికి ఇట్టి 200 ఎకరముల భూమిలో 30 సంసారములు యీ కార్యక్రమమును కొనసాగించుచున్నవి. అడవిప్రాంతములలోని అన్ని గ్రామాలలోనూ ఇట్టి కేంద్రములను ఏర్పాటుచేసి మొత్తము 8 వేల ఎకరములలో సామూదాయిక వ్యవసాయవిధానము ప్రవేశపెట్టనున్నారు. ఈ భూములపై మామూలుగా ఎకరమునకు 4 అణాలచొప్పున నుండు రుసుము తెప్పరిస్తు విధించబోరు. వ్యవసాయములేని సమయములలో పీరిచే చెట్లు నరుకుట, అడవిల్లో రోళ్లులువేయుట, వంతెనలుకట్టుట మొదలగు పనులుచేయించి వారికి కొంత ఆదాయమును కల్పించెదరు. ఇవికాక అడవులలో కొనసాగగల లక్క తయారు, తోళ్ళ పరిశ్రమకు ఉపయోగించు చెట్టు జెరము సేకరణ మొదలగు పరిశ్రమలను కుటీరపరిశ్రమల స్థాయిలో ప్రవేశపెట్టెదరు. స్వ. వి.

విజయ సింధూరము
అత్యద్భుత
స్ప్లీహజ్వరియా, కుసుమ వ్యాధులను హరించును.
తులము రు. 4-0-0
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
పిఠాపురం ఏలూరు

మదరాసు రేసులు
1950 - 51
ఫిబ్రవరి మీటింగు
18-2-51 ఆదివారము
"కలకత్తా" కప్
21-2-51 బుధవారము

మదనకామేశ్వరవజ్రం

ఇది సేహములు, నిస్కాక, నిస్సత్తువ, శుక్ల నష్టము, అతిమూత్రము, మొదలగువాటిని అరికట్టి, మంచి బలమును వీర్యవంతత్వమును కలిగించుటలో అద్భుతమైనది 2 డబ్బీలు దాలును. 20 తులముల డబ్బీ రు. 2 పోస్టేజి ప్రత్యేకము.

పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం, పిరిదేపి, (నెల్లూరుజిల్లా)

పొదుపు
అవసరమైన
చోట



ఫీల్డు - మార్షల్ కావలి

1950 ఫీల్డు - మార్షల్ హెవీ డ్యూటీ డీజెల్ ట్రాక్టరు శ్రేష్ఠమైనదిగా ఋజువు కాబడ్డ మార్షల్ సింగిల్ సిలెండర్ టుస్ట్రోక్ హారిజాంటల్ ఇంజను పనితో పనిచేస్తున్నది. డీజెల్ అంటేనే పొదుపరితనంగా పనిచెయ్యబడునని అర్థం. నులభమైన యంత్ర నిర్మాణంలో బలిష్ఠంగా ఉన్న ఈ డిజైనంటేనే అల్పమైన పోషణ వ్యయంతో నమ్మకంగా పనిచేస్తుందని అర్థం. డ్రా బార్ హార్సుపవరు, పొదుపరితనం నిజంగా అవసరమైన పరిస్థితులలో ప్రపంచమంతటా భారీ వ్యవసాయపు అవసరాలకు అనుగుణంగా ఇది డిజైను చెయ్యబడింది.

- డీజెల్ పవరంటే బహు తక్కువ ఖర్చని అర్థం.
- నులభమైన నిర్మాణం, మోటుతనం అంటే పోషణకర్చు తక్కువని అర్థం.
- ఎక్కువ పెద్దవైనట్టి తీ కఠిన పరిస్థితులలో పెద్ద పెద్ద బరువులు లాగగలవు.
- సిక్స్ - స్పీడ్ గేర్‌బాక్సువల్ ఏ పనిలోనైనా గరిష్ఠ వేగంతో ప్రయాణం చెయ్యగలదు.
- పెంటర్ - పైన పవర్‌టేక్ అఫ్‌తో ఉత్తమైన యంత్ర నిర్మాణం.

దిగువచోట్ల మీరే చూడండి

- మార్షల్సు బిల్డింగు, బలార్డుపీర్రు, బొంబాయి.
- 10, రీగల్ బిల్డింగ్సు, పార్లమెంటు వీధి, న్యూఢిల్లీ.
- 36, నేతాజీ సుభాష్‌రోడ్డు, కలకత్తా.
- మార్షల్సు బిల్డింగ్, 9, పెకర్‌లైన్ వీధి, మద్రాసు 1.

FIELD-MARSHALL
మార్షల్ ఆర్గనైజేషన
తయారుచేసినది

MARSHALL SONS & CO. (INDIA) LTD., CALCUTTA • BOMBAY • MADRAS • NEW DELHI • LUCKNOW • COLOMBO

- మిక్కిలి చల్లదనము
- మిక్కిలి ఆహ్లాదకరము
- మిక్కిలి పరిశుభ్రము



కాంతి
బాయిలెట్ సబ్బు

కుంచితర్మమనగా సౌందర్యము మంచితర్మమును కాంతిసబ్బు నిశ్చయముగానొసగును.

సేల్సు డిపోలు:

బెంగుళూరు సిటీ	మద్రాసు	దేవకోటి
ఆర్కాట్ శ్రీనివాసాచార్ రోడ్డు.	14, స్ట్రాంగర్సు వీధి, బ్రాడ్వే.	ముండి పేట.
కొచ్చిన్	విశాఖపట్టణము	హైదరాబాద్ (దక్కన్)
కల్వెట్టి రోడ్డు.	27/125, తాంప్సన్ వీధి.	42, కాక్ 4, పురాణా ఉస్మాని, సుల్తాన్ బజార్

పండిత డి. గోపాలాచార్యులవారి
అరుణ
గర్భాశయ రోగనివారిణి

ఆయుర్వేద పునరోద్ధారకుడు

గర్భాశయ ఋతుదోషాలను అరికట్టి, ఆరోగ్యసౌందర్యాలను తిరిగి ప్రసాదించును.

ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్ మదరాసు 17.

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 7, Thambu Chetty St., G. T. Madras.